
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
భద్రాద్రి కొత్తగూడెం
BHADRADRI KOTHAGUDEM
మంగళవారం, 10 డిసెంబరు 2024



లంచం అడగడమూ నేరమే...

వై.రమేష్, ఏసీబీ డీఎస్పీ

ప్రశ్న: గతంలో ఉద్యోగులు డబ్బులు తీసుకుంటున్నప్పుడు మాత్రమే రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కేసులు నమోదు చేసేవారు కదా. ఇప్పుడు లంచం అడిగినందుకు కూడా అరెస్టు చేస్తున్నారు. చట్టంలో మార్పు వచ్చిందా?

జవాబు: ఇది కొత్తగా వచ్చిన మార్పుకాదు. అవినీతి నిరోధక చట్టంలో సెక్షన్ 7ఏ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు దానిని ఏసీబీ అమలు చేస్తున్నది. ఈ సెక్షన్ ప్రకారం డబ్బులు అడగడం కూడా నేరమే.

ప్ర: ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులపై వ్యక్తిగత కక్షలతో కొందరు కృత్రిమ కేసులు సృష్టించే ప్రమాదం లేదా?

జ: అలా కావాలని ఎవరైనా ఫిర్యాదు చేస్తే వాటిని పక్కన పెడతాం. బాధితుల ఫిర్యాదులను అన్ని విధాల పరిశీలించి అందుకు సంబంధించిన ఆడియో, వీడియో రికార్డులను సిద్ధంచేసి హైదరాబాదుకు సమాచారం అందిస్తాం. రికార్డు టేపులను ల్యాబ్ టెస్టుకు పంపుతాం. అన్నీ నిర్ధారణ అయిన తర్వాతనే డబ్బులు అడిగిన ఉద్యోగిని అరెస్టు చేస్తాం.

ప్ర: సెక్షన్ 7ఏ కింద ఇప్పటివరకు ఖమ్మం ఏసీబీ పరిధిలో ఎన్ని కేసులు నమోదు చేశారు?

జ: ఖమ్మం ఏసీబీ కార్యాలయ పరిధిలో ఇప్పటి వరకు ఈ ఏడాది 15 కేసులు నమోదుకాగా, అందులో ఇద్దరిని సెక్షన్ 7ఏ కింద అరెస్టు చేశాం. సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో ట్రెజరీ సీనియర్ అసిస్టెంట్ విషయంలో కూడా ఆడియో, వీడియో రికార్డులు సేకరించి, నిర్ధారణ చేసుకున్న తర్వాతే అరెస్టు చేశాం. అలాగే గత నెలలో రేగళ్ల గ్రామ కార్యదర్శిని ఇదే తరహా కేసులో అరెస్టు చేశాం.

ప్ర: ఏసీబీకి ఫిర్యాదు చేయాలంటే ఎలా?

జ: 1064 టోల్‌ఫ్రీ నెంబర్‌కు, లేదంటే నా నెంబర్ 9154388981కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయవచ్చు. నేరుగా కార్యాలయానికి వచ్చి కూడా ఫిర్యాదు చేయవచ్చు. అన్ని వివరాలను సేకరించి కేసు పరిశోధన ప్రారంభిస్తాం.

ప్ర: జిల్లాలో ఏసీబీకి సరిపడా సిబ్బంది ఉన్నారా?

జ: నాతోపాటు ఇద్దరు సీఐలు, ఇతర సిబ్బంది ఉన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ టోల్‌ఫ్రీ నెంబర్లపై ప్రచారం సాగిస్తున్నాం.

-ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం



భద్రాద్రికి అభివృద్ధి 'బాటలు'

- జాతీయరహదారుల నిర్మాణంతో జిల్లాకు మహర్దశ
- కొత్తగూడెం-పాల్వంచ పట్టణాలకు ఔటర్‌రింగు రోడ్డు
- కొత్తగూడెం నుంచి సారపాక వరకు రైల్వేలైన్
- కొత్తగూడెం ఎయిర్‌పోర్టు కోసం ముమ్మర యత్నాలు
- పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి బాటలో ఏజెన్సీ జిల్లా

6

ఒక ప్రాంత అభివృద్ధిలో ఆ ప్రాంతంలోని వనరులతో పాటు రహదారులు కీలకపాత్ర పోషిస్తాయి. ఎన్ని వనరులున్నా ఆ ప్రాంతంలో సరైన రవాణా వ్యవస్థ లేకపోతే అభివృద్ధి ముందుకు సాగే అవకాశం ఉండదు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందడమే కాకుండా సహజవనరులకు నిలయమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రవాణా వ్యవస్థకు మహర్దశ పట్టనుంది. జిల్లాను చుట్టేస్తూ రహదారుల మణిహారం రాబోతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జిల్లాకు నలుమూలలా జాతీయరహదారుల నిర్మాణానికి కసరత్తు జరుగుతోంది. ఈ రహదారుల నిర్మాణంతో పారిశ్రామిక అభివృద్ధితో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే జిల్లాకు మూడు వైపులా జాతీయ రహదారులు ఉన్నాయి. వీటికి తోడు తిరువూరు నుంచి జగదల్‌పూర్‌కు వయా చంద్రుగొండ, కొత్తగూడెం, భద్రాచలం వరకు హైవే నిర్మాణం పూర్తయ్యింది. హైదరాబాద్ నుంచి వయా తొర్రూరు మీదుగా మహబూబాబాద్, ఇల్లెందు నుంచి కొత్తగూడెం వరకు మరో జాతీయ రహదారి నిర్మాణం త్వరలో ప్రారంభం కాబోతోంది.

- ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం

లంచం అడిగి బుక్కయ్యాడు..

- ఖజానా శాఖ సీనియర్ అసిస్టెంట్ అరెస్టు
- ఆడియో, వీడియో ఆధారాలతో ఏసీబీ చర్య
- పింఛన్ బిల్లులు విడుదల చేయించేందుకు..
- రూ.40వేల లంచం డిమాండ్
- వలపన్ని పట్టుకున్న ఏసీబీ అధికారులు
- ఖమ్మం కలెక్టరేట్‌లో జరిగిన ఘటనతో కలకలం




పట్టుబడిన సీనియర్ అసిస్టెంట్ కట్టా నగేష్

ఖమ్మం కలెక్టరేట్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఓ విశ్రాంత ఉద్యోగి పింఛన్ డబ్బులను ఆయన భార్యకు ఇప్పించేందుకు రూ.40వేల లంచాన్ని ఆశించి ఓ సీనియర్ అసిస్టెంట్ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. ఖమ్మం కలెక్టరేట్‌లో జరిగిన ఈ సంఘటన జిల్లా అధికార యంత్రాంగాన్ని విస్మయానికి గురిచేసింది. ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం కలెక్టరేట్ ఖజానా శాఖలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ కట్టా నగేష్ రూ.40 వేల లంచాన్ని అడిగి ఫోన్లో, వీడియోలో అడ్డంగా దొరికిపోయాడు. తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు పీహెచ్‌సీలో అటెండర్‌గా ఉద్యోగ విరమణ చేసిన మల్లయ్య 2014జూన్‌లో రిటైర్ అయ్యాడు. ఆ తర్వాత ఏడాది క్రితం మరణించాడు. ఆయన మరణానంతరం భర్త పింఛన్ సొమ్మును భార్యకు పింఛన్‌గా ప్రభుత్వం బకాయి పడింది. మొత్తంగా రూ.3లక్షల 84వేలు ఆమెకు రావాల్సి ఉంది. దీనికి తగిన బిల్లులన్నీ చేశారు. బిల్లులు రాష్ట్ర ఖజానాకు పంపించారు. వాటిని విడుదల చేసేందుకు తనకు రూ.40వేలు లంచాన్ని ఇస్తే ఆ మొత్తాన్ని తక్షణమే అకౌంట్లో జమ చేయిస్తానంటూ సీనియర్ అసిస్టెంట్ నగేష్ స్పష్టం చేశారు. దీంతో ఆమె ఏసీబీ అధికారులను ఆశ్రయించింది. రంగంలోకి దిగిన ఏసీబీ డీఎస్పీ రమేష్ పక్కా స్కెచ్ వేశారు. సీనియర్ అసిస్టెంట్ మాటలను సెల్ ఫోన్లో రికార్డు చేయడంతోపాటు, వీడియోలోనూ రికార్డు చేశారు. ఈ క్రమంలో ఆయనను సోమవారం అదుపులోకి తీసుకొని విచారణ చేసి అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఐడీవోసీలో జరిగిన ఈ సంఘటనతో అధికారులు, ఉద్యోగులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడటం సహజంగా జరుగుతుంది. కానీ ఈ కేసులో లంచం అడిగినందుకు అరెస్టు చేయడం చర్చనీయాంశంగా మారింది.

ఖజానా శాఖలో ఘరానా దొంగలు

ఇదిలావుండగా, ఖజానా శాఖలో ప్రతి పనికి ఒక్కో రేటును వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ఖజానాశాఖకు బిల్లులు పంపించాం అంటూ అక్కడి నుంచి విడుదల కావాల్సి ఉంది అంటూ ఉద్యోగులను, డ్రాయింగ్ ఆఫీసర్లను కార్యాలయాలకు తిప్పుకుంటున్నారని, మామూళ్లు ఇచ్చిన వారికి బిల్లులు చేస్తూ రెండు చేతులా అడ్డంగా దోచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జాతీయ టేబుల్ టెన్నిస్‌లో మెరిసిన హితేష్



ఖమ్మం స్పోర్ట్స్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఈనెల 5 నుంచి 8 వరకు కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో జరిగిన జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో జిల్లా క్రీడాకారుడు కోటగిరి హితేష్ ప్రతిభ చూపి ఇండియన్ టేబుల్ టెన్నిస్‌లో 3వ ర్యాంకింగ్ సాధించాడు. తల్లాడలోని బాలభారతి విద్యాలయంలో చదువుతున్న హితేష్ తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున ప్రాతినిథ్యం వహించాడు. నిత్యం సర్ధార్ పటేల్ స్టేడియంలో సాధన చేసే హితేష్ జాతీయస్థాయిలో ర్యాంక్ సాధించడం పట్ల జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బాలసాని విజయ్‌కుమార్, ఓలేటి సాంబమూర్తి, గౌరవాధ్యక్షుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డీవైఎస్‌వో సునీల్‌రెడ్డి తదితరులు అభినందించారు.

త్యాగం ఏ ఒక్కరి సొంతం కాదు..

- తెలంగాణ కోసం అందరూ పోరాడారు
- పదేళ్లు అధికారంలో ఉన్నపుడు ఏం చేశారో మరిచారా?
- శాసనసభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): 'పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు మీరు విపక్షాలను గౌరవించి వారి అభిప్రాయాలను సేకరించారా..?' అని ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను శాసనసభలో సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. 'మీరు ఇప్పుడు అధికారంలో లేరు.. మీ భావనకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండవనే దానిని మీరు గ్రహించాలి..' అని సూచించారు. శాసనసభలో సోమవారం కూనంనేని మాట్లాడుతూ ప్రభుత్వం మారిందని ప్రస్తుత ప్రభుత్వానికి ప్రత్యేకమైన ఆంక్షలు, అభిప్రాయాలు ఉంటాయని అందుకు అనుగుణంగా పాలన సాగుతుందని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు విపక్షాలను మరిచి ఇప్పుడు విపక్షంలో ఉన్నపుడు గౌరవించాలని కోరుకోవడం పొరపాటన్నారు.

తెలంగాణ సాధనకు సంబంధించి త్యాగం ఏ ఒక్కరి సొత్తు కాదని తెలంగాణ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అనేకమంది వారి వారి స్థాయిల్లో త్యాగాలు చేశారని గుర్తు చేశారు. తాను ఏడు రోజులు జైల్లో ఉండి కూడా నిరాహారదీక్ష చేశానని, 700కిలోమీటర్లు పాదయాత్ర చేశానని, ప్రస్తుత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం తనతో కలిసి కొంతదూరం నడిచారని తెలిపారు. పొన్నం ప్రభాకర్ పార్లమెంట్‌లో వాదిస్తే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు లాంటి వారు పదవులు త్యాగం చేసి ఆందోళన బాటపట్టారని తెలిపారు. తమ పార్టీ కార్యకర్తలపై అనేక కేసులు ఉన్నాయని, తమ విద్యార్థి సంఘం నేత స్టాలిన్‌పై వందల్లో కేసులు ఉన్నాయని తెలిపారు. ఇంతమంది త్యాగాలు ఉన్నప్పుడు ఏ ఒక్కరి త్యాగ ఫలితంగానో తెలంగాణ రాలేదన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించి కూనంనేని మాట్లాడుతూ సామాన్యమైన రూపమే తల్లిగా ఉంటుందని నగలు, కిరీటాలు తల్లికి ప్రతి రూపంకాదని స్పష్టం చేశారు.

ప్రజలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు

అసెంబ్లీలో ఎమ్మెల్యే రాగమయి



సత్తుపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని, అందుకే మమ్మల్ని తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తున్నారని అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి అన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు నిరాశ, నిస్పృహలలో ఉంటున్నారనడంలో అర్థం లేదని, ప్రతిపక్షాల వ్యాఖ్యలను సరికాదంటూ ఉద్యోగులందరికీ ఫస్ట్ తారీఖున జీతాలు వస్తున్నాయని, రైతులందరికీ రూ.2లక్షలలోపు రుణమాఫీ జరిగిందని, 55 వేల పైచిలుకు ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. అసెంబ్లీలో ప్రతిపక్షాలు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రస్తావించే సమయంలో ఎవరూ అడ్డుపడకూడదని, సభ్యులంతా హుందాగా వ్యవహరించాలని కోరారు.

మీటర్లతో మాయ

- విద్యుత్ శాఖలో అక్రమార్కుల చేతివాటం
- అడ్రస్ ఒక చోట.. మీటర్ ఉండేది మరో చోట..
- క్యాన్సిలేషన్ చేయాల్సిన మీటర్లతో దందా
- వివిధ అవసరాలకు ఎడాపెడా విద్యుత్ వినియోగం
- ఎన్‌పీడీసీఎల్‌కు రూ.కోట్లల్లో నష్టం
- ఖమ్మం బల్లేపల్లి సెక్షన్‌లో వెలుగులోకి...



ఖమ్మం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సాధారణ ప్రజలు మీటరు కోసం దరఖాస్తు చేసుకుంటే, పత్రాలు సక్రమంగా ఉన్నాయా? లేవా? అని, ఒక కిచెన్‌కు ఒక్కటే మీటర్ అని కొర్రీలు పెట్టే విద్యుత్ శాఖ సిబ్బంది... మామూళ్లు కట్టబెడితే చాలు నిబంధనలేవి కనిపించనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి పత్రాలు లేకున్నా.. దర్జాగా మీటరు పెట్టి దందా కొనసాగిస్తున్నారు. మీటరు ఒక చోట శాంక్షన్ అయితే దాన్ని ఎప్పుడు ఎవరికి అవసరం ఉంటే వారికి అప్పగిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు, డీపీఈ, ఏపీటీఎస్ వారు నిరంతరం నిఘా కొనసాగుతున్నప్పటికీ కొందరు సిబ్బంది మాత్రం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ మీటర్ల మాయాజాలానికి పాల్పడుతున్నట్టుగా తెలుస్తోంది.

కరెంటు మీటర్లతో విద్యుత్‌శాఖ సిబ్బంది వెరైటీగా దందా సాగిస్తున్నారు. మీటరు శాంక్షన్ చేసిన అడ్రస్ ఒకచోట ఉంటే, దానిని మరోచోట ఏర్పాటు చేస్తారు. మీటరు ఏర్పాటు చేసిన ప్రాంతంలో పని పూర్తికాగానే దాన్ని ఇంకోచోటుకు మారుస్తారు. ఆ తర్వాత దాన్ని వేరే ఇంట్లో కొనసాగిస్తారు. ఇలా ఎక్కడ అవసరం అయితే అక్కడకు, ఎవరికి అవసరం ఉంటే వారికి ఇష్టారీతిన మీటర్లు మార్పు చేస్తు దర్జాగా దందా నిర్వహిస్తున్నారు.

వాస్తవానికి మీటర్లు ఏర్పాటు చేసే సమయంలోనే సదరు మీటరు ఏర్పాటు చేసిన లోకేషన్లను సైతం అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో ఏ మీటరు ఎక్కడ ఉందో కూడా అధికారులకు స్పష్టంగా తెలిసేలా దాన్ని కో ఆర్డినేట్స్ ఇస్తారు. అంతేకాదు సదరు మీటరుకు సంబంధించి విద్యుత్ బిల్లింగ్ చేసే సమయంలో వారు కూడా కో ఆర్డినేట్స్‌ను జతపరచాల్సి ఉంటుంది. కొత్తగా ఏర్పాటయ్యే మీటర్లకు కానీ, పాత మీటర్లకు కానీ సాంకేతికతను జోడించి (మిగతా 6వ పేజీలో)

రూ.కోట్లల్లో నష్టం

విద్యుత్‌శాఖ సిబ్బందిలో కొందరు అక్రమార్కుల తీరు వల్ల ఎన్‌పీడీసీఎల్‌కు రూ.కోట్లల్లో నష్టం జరుగుతున్నట్టు తెలుస్తోంది. మీటర్లను మార్చడం ద్వారా, క్యాన్సిల్ కావాల్సిన మీటర్లను వాడటం ద్వారా, చివరకు వాటిని కాల్చి బూడిద చేయడం ద్వారా విద్యుత్ వినియోగం లెక్కల్లోకి రాకుండా రూ.కోట్లలో నష్టం సంభవిస్తున్నట్టు చెబుతున్నారు. డీపీఈ విజిలెన్స్ సిబ్బంది జరిపే దాడుల్లో ఇలాంటి మీటర్లు పట్టుబడినప్పుడు సంబంధిత వ్యక్తుల నుంచి లక్షల్లో జరిమానా విధించి డబ్బులు వసూలు చేస్తున్నారు అక్రమంగా ఎన్ని మీటర్లు తిరుగుతున్నాయి. ఎక్కడెక్కడ వున్నాయి.. వంటి గణాంకాలు అధికారుల వద్ద ఉండకపోవడం కూడా అక్రమార్కులకు వరంగా మారింది.

తల్లి మందలించడంతో..

- రైలు కిందపడి విద్యార్థిని ఆత్మహత్య
- ఖమ్మం మామిళ్లగూడెంలో విషాదం



లక్ష్మీ నక్షత్ర

ఖమ్మంక్రైం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తల్లి మందలించిందని పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన సోమవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. జీఆర్‌పీ పోలీసుల కథనం ప్రకారం... ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెంకు చెందిన మన్నూరి నవీన్, అనురాధ దంపతుల కుమార్తె లక్ష్మీ నక్షత్ర (14) నగరంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. గత ఐదు రోజులుగా అనారోగ్య సమస్య ఉండి పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లో ఉంటోంది. పరీక్షలు జరుగుతుండడంతో మధ్యాహ్న సమయంలో మాత్రమే పాఠశాలకు వెళ్లి పరీక్షలు రాసి ఇంటికి వస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం షాపునకు వెళ్లి పెన్ను తెచ్చుకుంటానంటూ బయటకు వెళ్లి ఎంతసేపటికి తిరిగి రాలేదు. దీంతో తల్లి షాపు వద్దకు వెళుతుండగా తన కూతురు ఇంటికి వస్తూ కనిపించింది.

ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికి షాపు దగ్గర ఏం చేస్తున్నావు, స్కూల్‌కు టైం అయిందంటూ తల్లి మందలించింది. దీంతో బాలిక ఇంటినుంచి బయటకు వెళ్లింది. ఇంటి సమీపంలోని రైల్వేట్రాక్‌పై విజయవాడ నుంచి వరంగల్ వైపు వెళ్లే రైలుకు అడ్డంగా నిలుచుని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో లక్ష్మీనక్షత్ర అక్కడికక్కడే మృతిచెందింది. కుమార్తె ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు వెతుకుతుండగా రైల్వేట్రాక్‌పై మృతి చెందిందని తెలిసింది. దీంతో రైల్వేట్రాక్ వద్దకు వెళ్లి నక్షత్రను గుర్తించి భోరున విలపించారు. నక్షత్ర చదువుతోపాటు ఆటల్లో కూడా ప్రతిభ చూపేదని, అలాంటి విద్యార్థిని మృతిచెందడం పట్ల స్థానికులు బాధను వ్యక్తంచేశారు. రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించి అన్నం ఫౌండేషన్ సభ్యుడు అన్నం శ్రీనివాసరావు సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతురాలి తండ్రి నుంచి ఫిర్యాదు అందుకున్నట్టు జీఆర్పీ పోలీసులు తెలిపారు.



సర్వే చేస్తున్న దృశ్యం

సంతకం పెట్టేందుకు ససేమిరా!

- మాకేం వస్తాయో చెబితేనే ఇంటిస్థలం ఇస్తామని స్పష్టం
- అధికారులతో రామాలయ ప్రాంత భూ నిర్వాసితుల వాగ్వాదం
- నచ్చజెప్పడంతో ఎట్టకేలకు సంతకాలు

6

ఆదివాసీలకు అండగా...

- మన్యం వాసులకు చేయూతనిస్తున్న కారం రాజారావు
- రెండో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అడవి బిడ్డ

6



ఆదివాసీలకు అండగా...



» మన్యంవాసులకు చేయూతనిస్తున్న కారం రాజారావు
» రెండో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అడవి బిడ్డ



వరద బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం (ఫైల్)



భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

భద్రాచలం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మారుమూల ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఆయన కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. అంతకుముందు తమ ఇంట్లో విద్యాధికులు అంతగా లేకపోయినా తన బాబాయి, పిన్ని చూపిన బాటలో నడిచి కారం రాజారావు నేడు కొత్తగూడెంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే నానుడిని అక్షరాల నిజం చేస్తూ తన మూలాలను మరిచిపోకుండా ఆపద సమయంలో తన జన్మభూమికి తనవంతు సహాయాన్ని అందిస్తున్నారు రాజారావు.

మారుమూల గిరిజన గ్రామం నుంచి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మారుమూల ప్రాంతమైన వరరామచంద్రాపురం మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామానికి చెందిన కారం జోగయ్య-కృష్ణమ్మలకు ఇరువురు సంతానం. పెద్దవాడు కారం రాజారావు కాగా.. ఆయనకు ఒక సోదరి ఉన్నారు. తండ్రి సన్నకారు రైతుగా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించారు. ఈ క్రమంలో తొలి నుంచి చదువులో ఆసక్తి కనబర్చే రాజారావు వరరామచంద్రాపురంలో పదో తరగతి వరకు చదివాడు. ఈ సమయంలోనే ఊహించని పరిణామం ఆయన జీవితాన్ని మలుపు తిప్పిందనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. తన పిన్ని బాబాయి తమ ఇంటికి తీసుకెళ్లి న్యాయవిద్యలో రాణించేందుకు మార్గాన్ని సుగమం చేశారు.

న్యాయవిద్య సాగిందిలా...

పదోతరగతి అనంతరం రాజారావును ఆయన పిన్ని, బాబాయి గుంపెనపల్లి అచ్చమ్మ-కోట దేవదానంలు భద్రాచలంలోనే తమ ఇంటికి తీసుకొచ్చి న్యాయవాద వృత్తిలో రాణించేందుకు బాటలు వేశారు. పిన్ని ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కావడం, బాబాయి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా న్యాయవాద వృత్తిలో కొనసాగడం ఆయనకెంతగానో దోహదపడింది. తొలినుంచి వారు చదువుపై ప్రత్యేక దృష్టిసారించాలని రాజారావుకు సూచించే వారు. దీంతో ఇంటర్ కూనవరం, డిగ్రీ పాల్వంచలోని ప్రభుత్వ కళాశాలల్లోనే పూర్తి చేసిన అనంతరం హైదరాబాద్ మహాత్మాగాంధీ లా కాలేజీలో ఎల్ఎల్‌బీ విద్య పూర్తి చేశాడు. అనంతరం భద్రాచలంలోని ప్రథమశ్రేణి న్యాయస్థానంలో న్యాయవాదిగా మూడేళ్లు ప్రాక్టీసు చేశాడు. ఈ క్రమంలో 2011లో అప్పటి రాష్ట్రస్థాయి పబ్లిక్ ప్రాసిక్యూటర్ రిక్రూట్‌మెంటు పరీక్ష రాసి ఎంపికయ్యాడు. 2012 ఏప్రిల్ 24 నుంచి 2018 వరకు మంచిర్యాల పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా తొలుత బాధ్యతలు నిర్వహించారు. అనంతరం సత్తుపల్లిలో 2018 నుంచి 2024 ఆరంభం వరకు చేసి మళ్లీ కొద్దికాలం ఖమ్మంలో చేసి ఇటీవల అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉద్యోగోన్నతితో కొత్తగూడెంకు బదిలీ అయ్యారు.

మన్యం నుంచి రెండో అడిషనల్ పీపీ

కారం రాజారావు మన్యం నుంచి రెండో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో అన్నపురెడ్డిపల్లికి చెందిన వెంకటేశ్వర్లు తొలిసారిగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్-2 బాధ్యతలు నిర్వహించారు. ఆయన తరువాత మళ్లీ అదే రీతిలో రాజారావు సైతం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్-2 హోదాలో కొత్తగూడెంలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన రాజారావును భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు.

మన్యంవాసులకు చేయూత

వరదల సమయంలో నిరుపేదలైన ఆదివాసీలకు తనవంతుగా చేయూతనందించారు కారం రాజారావు. పోలవరం ముంపు మండలాలుగా ఏపీ పరిధిలోకి వెళ్లినా చింతూరు, వరరామచంద్రాపురం, కూనవరం, యటపాక మండలాల పరిధిలోని ప్రజలు ముంపు బారిన పడితే బాధితులకు బియ్యం, నిత్యావసరాలు, కూరగాయలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అలాగే న్యాయవాదుల సహకారంతో సైతం సంబంధిత బాధితులకు నిత్యావసరాలను అందించారు.

మా పిన్ని, బాబాయిల ప్రోత్సాహంతోనే

కారం రాజారావు అడిషనల్ పీపీ, కొత్తగూడెం

మా పిన్ని, బాబాయిల ప్రోత్సాహంతోనే నేను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్థాయికి ఎదిగాను. చిన్నప్పటి నుంచి చదువు పట్ల ఆసక్తి పెంచేలా చేసి నేను న్యాయవిద్యను అభ్యసించడం ఉద్యోగం సాధించే వరకు వారు ఇచ్చిన అమూల్యమైన సలహాలు, సూచనలు నా పురోగతికి ఎంతగానో ఉపయోగపడ్డాయి.

సారూ! పరిష్కరించండి

◄ ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ ►

సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వినతులు వెల్లువెత్తాయి. జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి డీఆర్వో రాజేశ్వరి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కలెక్టరేట్‌కు వచ్చిన కొందరు తమ సమస్యలు పరిష్కారానికి అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా.. పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తమ సమస్యకు పరిష్కారం ఏంటని అధికారులను ప్రశ్నిస్తున్నారు. వారి సమస్యలను 'ఆంధ్రజ్యోతి'తో ఇలా పంచుకున్నారు.

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం కలెక్టరేట్

పక్షవాతం వచ్చినా.. పింఛన్ ఇవ్వడం లేదు

లొడిగ నాగేశ్వరరావు, గట్లుసింగారం

ఆరేళ్ల క్రితం నాకు పక్షవాతం వచ్చింది. అప్పటినుంచి కుటుంబం మొత్తం వీధిన పడింది. నా భార్య కూలీనాలీ చేస్తోంది. ప్రభుత్వం కొత్త పింఛన్లు ఇస్తుందంటే ఆశతో తిరుగుతున్నా. కానీ నాకు పింఛన్ మంజూరు చేయడం లేదు. మూడేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా. పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

ఏన్కూరు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన వై.లక్ష్మీ తనకు ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్డు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని చూడమని అదనపు కలెక్టర్ తెలిపారు.

పుట్టకోట ప్రాంతానికి చెందిన ఎస్.కే. సైదా తనకు ప్రమాదంలో ఎడమ కాలు విరిగిందని, తనకు ట్రై సైకిల్ ఇప్పించాలని కోరింది. ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ పాల్గొన్నారు.

నా భూమి ఆక్రమించేశారు

దువ్వల ప్రసాద్, బయ్యన్నగూడెం, పెనుబల్లి మండలం



బయ్యన్నగూడెం పరిధిలో సర్వేనెంబర్ 269లో నాకు ఎకరం 32 కుంటల భూమి ఉంది.నాకు తెలియకుండానే అధికారులు దానికి వేరే వ్యక్తి ఆక్రమిస్తే అతనికి పట్టా చేశారు. ఇదేమని అని అడిగితే ఇబ్బందులు పెడుతూ నన్ను బెదిరిస్తున్నారు. ఈ విషయమై కల్లూరు ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్న కానీ పట్టించుకోవడం లేదు. మూడేళ్లుగా నా సమస్యను చెప్పినా వినడం తప్ప పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

షేక్ నూర్జహా, ఖమ్మం



నేను పూర్తి వికలాంగురాలిని. మమత హాస్పటల్ వెనుక వాయుపుత్ర నగర్‌లో తాత్కాలికంగా రేకుల షెడ్డులో నివాసం ఉంటున్నా. వికలాంగురాలినైన తనకు ఎలాంటి ఆదెరువు లేదు. కనీసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే అద్దె భారం లేకుండా ఉంటుంది.

కొవిడ్ పరిహారం రానేలేదు

ఇరుకు నాగరత్నం, ముద్దునూరు



మా ఆయన ఇరుకు వెంకులు చనిపోయి నాలుగేళ్లు కావస్తోంది. ప్రభుత్వం కరోనాతో చనిపోయిన వారికి డబ్బులు ఇస్తామంటే దరకాస్తు చేసుకున్నా. నాకెలాంటి ఆదెరువు లేదు. మూడేళ్లుగా కలవని అధికారి లేరు, మెట్లెక్కని ఆఫీసు లేదు. కనీసం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం మాలాంటి వాళ్లకు సాయం చేస్తే మా కుటుంబానికి కాస్త ఆదెరువు ఉంటుంది. కరోనా సాయం కోసం కాళ్లరిగేలా తిరుగుతున్న. ఇప్పటికైనా కాస్త పట్టించుకోండి సారూ అంటూ ఆవేదన వ్యక్తం చేస్తోంది.

స్వల్పంగా తగ్గుతున్న మిర్చి, పత్తి ధరలు

ఖమ్మం మార్కెట్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో పత్తి, మిర్చి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. సోమవారం మార్కెట్‌లో క్వింటాలు పత్తిని రూ. 7,000 కు, తేజా రకం ఏసీ మిర్చిని క్వింటాలు రూ. 16,000 లకు వ్యాపారులు కొనుగోలు చేశారు. మార్కెట్‌లో గత పది రోజులుగా క్వింటాలు రూ. 7,100 ల నుంచి రూ 7,150 ల వరకు పలికిన పత్తి ధర మార్కెట్‌కు రెండు రోజుల వారాంతపు సెలవుల తరువాత సోమవారం మార్కెట్ ప్రారంభం కాగానే క్వింటాలుపై రూ. 100 లు తగ్గించి రూ. 7,000 ల ఆన్‌లైన్ బిడ్డింగ్ ధరలకు వ్యాపారులు కొనుగోలు చేశారు. అంతే కాకుండా మార్కెట్‌లో ఏసీ మిర్చి ధర సైతం కొంత మేర తగ్గింది. గత శుక్రవారం క్వింటాలు తేజా రకం ఏసీ మిర్చి క్వింటాలు రూ. 16,200 ల వరకు కొనుగోలు చేయగా రెండు రోజుల సెలవుల అనంతరం క్వింటాలుకు రూ. 200 లు తగ్గి రూ. 16,000 లకే కొనుగోలు చేశారు. మార్కెట్‌లో పంటల ధరలు కొంత మేర తగ్గడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

పది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

ఉపాధ్యాయులతో సమీక్షలో ఐటీడీఏ పీవో

భద్రాచలం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించి పరీక్షలకు సిద్ధం చేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో గురుకులాల ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాళ్లతో ఎస్ఎస్సీ, ఇంటర్ పరీక్షల విద్యాభ్యాసంపై చేపట్టవలసిన కార్యాచరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత విద్యాసంస్థల్లో 'డీ' గ్రేడ్ పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, జీసీసీ సరఫరా చేసే సామగ్రి విషయంలో ఏమైనా నాసిరకమైనవి వస్తే తక్షణమే వెనక్కి పంపాలని, పిల్లలకు వడ్డించే ముందు ఆహార పదార్థాలను ముందుగా ఇద్దరు ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ సిబ్బంది భోజనం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, ఈఎన్ఆర్ఎస్ గురుకులం ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలను పరిష్కరించండి

» కేంద్ర రైల్వేమంత్రికి బీఆర్ఎస్ ఎంపీల వినతి



కేంద్ర రైల్వేశాఖ మంత్రికి వినతిపత్రం ఇస్తున్న వద్దిరాజు

ఖమ్మంటౌన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు రైల్వేస్టేషన్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ ఎంపీలు సోమవారం కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు వినతిపత్రం అందచేశారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ ఉపనేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఇతర ఎంపీలతో కలిసి కేంద్రమంత్రిని కలిసి సమస్యలను వివరించారు. భద్రాచలం స్టేషన్‌రోడ్(కొత్తగూడెం) నుంచి హైదరాబాద్‌కు కొవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని, అలాగే అదనపు రైళ్లను నడపాలని కోరారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతికి ప్రత్యేకరైలు నడపాలని కోరారు. కారేపల్లి మండలం గాంధీపురం రైల్వేస్టేషన్ ఎత్తు పెంచి ఆధునికీకరణ పనులు చేపట్టాలని, కారేపల్లి రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి పరిచి గతంలో ఉన్న రిజర్వేషన్ కౌంటర్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఖమ్మం రైల్వేస్టేషన్‌లో బీహార్, జైపూర్ వెళ్లే రైళ్లను ఆపాలని వినతిపత్రం ద్వారా బీఆర్ఎస్ ఎంపీలు కేంద్ర రైల్వేశాఖ మంత్రిని కోరారు.

మీటర్లతో మాయ

(5వ పేజీ తరువాయి)

విద్యుత్ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్న అధికారుల ఆలోచనకు కొందరు సిబ్బంది ఎత్తుగడలు వేస్తూ తమ పని కానిచ్చేస్తున్నారు. పాత కాలంలో ఏర్పాటు చేసిన మీటర్లను ఈ దందాలో వాడుకుంటున్నారు. విద్యుత్‌శాఖ అధికారులు ఎక్కడైనా మీటరు ఏర్పాటు చేయాలంటే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు పరిశీలించిన అనంతరం రెండు రకాలుగా మీటర్లను ఏర్పాటు చేస్తూ ఉంటారు. కొన్ని తాత్కాలిక పద్ధతిలో ఇస్తారు. వాటిని ఎప్పుడైనా విద్యుత్‌శాఖ అధికారులు రద్దు చేసుకునే అవకాశం ఉంటుంది. అంతేకాదు ఎక్కడైనా నిర్మాణాలు తీసివేసిన సమయంలో వాడకంలో లేని మీటర్లను క్యాన్సిల్ చేయాల్సి ఉంటుంది. అలాంటి మీటర్లతోనే ప్రస్తుతం విద్యుత్ శాఖ సిబ్బంది మాయాజాలం ప్రదర్శిస్తున్నట్టుగా తెలుస్తోంది. రద్దు చేయాల్సిన మీటర్లను తమ దగ్గరే ఉంచుకుంటూ, అనర్హులకు వాటిద్వారా కనెక్షన్లు ఇస్తూ కాసులు దండుకుంటున్నట్టుగా తెలుస్తోంది. ఇలా జిల్లాలో పెద్దసంఖ్యలో క్యాన్సిలేషన్ చేయాల్సిన మీటర్లు మరో ప్రాంతంలో కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఒక చోట అడ్రస్.. పలు చోట్లకు మార్పు

ఖమ్మం నగరంలోని బల్లెపల్లి సెక్షన్ పరిధిలోని ఇటీవల కొత్తగా విధుల్లో చేరిన సిబ్బంది ఎలాంటి పత్రాలు లేకుండా ఓ ఇంటికి మీటరు ఏర్పాటు చేశారు. ఆ ఇంటికి సంబంధించి గతంలోనే మీటర్లు ఉండగా.. ఎక్కడో ఉన్న మీటరును తీసుకొచ్చి మళ్లీ అదే ఇంటికి మీటరు ఏర్పాటు చేయడం వెనుక పెద్ద మ్యాటరే బయటపడింది. అసలు ఆ మీటరు శాంక్షన్ అయిన ఇంటి నెంబరు ఖమ్మం నగరంలోని జయనగర్ కాలనీలో ఆరోలైన్‌లో కాగా, నెల రోజుల క్రితం వరకు ఆ మీటరు అదే కాలనీలో 12వ లైనులో ఉన్న ఇంటి వద్ద కొనసాగింది. ఆ ఇంటికి ఉండాల్సిన మీటర్ల కంటే ఎక్కువ మీటర్లు ఉండటం, మిగిలిన మీటర్లు ఉన్న పేరుకు, సదరు మీటరు ఉన్న పేరుకు సంబంధం లేనప్పటికీ విద్యుత్ అధికారులు మాత్రం అలాంటివేమి పట్టించుకోలేదు.

అంతేకాదు ఇటీవల జరిగిన బదిలీల్లో బల్లేపల్లి సెక్షన్‌లో విధులు నిర్వర్తించేందుకు వచ్చిన ఓ వ్యక్తి ఏకంగా అక్కడ ఉన్న మీటరును 14వ లైనులో మరో ఇంటికి అమర్చాడు. అసలు ఆ మీటరును తొలగించాల్సిన సదరు సిబ్బంది.. మరో అడ్రస్‌లోని ఇంటికి ఆ మీటరును మార్చడం వెనుక మతలబేంటనేది ప్రశ్నగా మారింది. సదరు దొంగ మీటరుపై యేడాదికాలంగా బకాయి ఉన్నప్పటికీ దానివైపు కన్నెత్తి కూడా చూడలేదని తెలుస్తోంది.

మీటరును మరో ప్రాంతానికి మార్చే సమయంలో నవంబరు 7న రూ. 11,989 ఎకకాలంలో చెల్లింపులు చేసినట్టుగా తెలుస్తోంది. కాగా బల్లేపల్లి సెక్షన్ పరిధిలో గతంలోనూ ఇదే తరహాలో పెద్ద ఎత్తున దొంగ మీటర్ల వ్యవహారం బయటపడగా.. ఏకంగా డీపీఈ విజిలెన్స్ ఎస్ఈనే రంగంలోకి దిగి సర్వే చేపట్టారు. ఆ సమయంలో ముగ్గురిపై కేసులు నమోదు చేసిన అధికారులు ఒకరిని జైలుకు కూడా పంపారు. ఒకవేళ ఎక్కడైనా తనిఖీల్లో బయటపడే అవకాశం ఉంటే వాటిని కాల్చేసి చేతులు దులుపుకొంటున్నారన్న ఆరోపణలున్నాయి.

దేవాలయ సిబ్బంది గిరి ప్రదక్షిణ

భద్రాచలం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా దేవాదాయ శాఖ కమిషనర్ ఇ. శ్రీధర్ ఆదేశాల మేరకు ప్రత్యేక పూజ, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ క్రమంలో చివరి రోజున సోమవారం గోపూజ నిర్వహించి మంగళవాయిద్య, మహిళ భక్తుల కోలాటాల నడుమ గిరి ప్రదక్షిణను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి, ఏఈవోల శ్రవణ్‌కుమార్, భవానీరామకృష్ణారావు, పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, వేద పండితులు చిట్టి హనుమత్‌శాస్త్రి, లింగాల రామకృష్ణ ప్రసాద్, నరసింహాచార్యులు, కామేశ్వర శర్మ, అంజనేయవర ప్రసాద్ పాల్గొన్నారు.

సంతకం పెట్టేందుకు ససేమిరా!

» మాకేం వస్తాయో చెబితేనే ఇంటిస్థలం ఇస్తామని స్పష్టం
» అధికారులతో రామాలయ ప్రాంత భూ నిర్వాసితుల వాగ్వాదం
» నచ్చజెప్పడంతో ఎట్టకేలకు సంతకాలు



సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాచలం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో రూ.60.20 కోట్ల నిధులతో భూ సేకరణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దీంతో క్షేత్రస్థాయిలో సర్వే చేసి 43మంది ఇళ్లను తొలగించాల్సి వస్తుందని తేల్చారు. ఈ క్రమంలో నవంబరు 28న భూ సేకరణ కోసం నోటిఫికేషన్ సైతం జారీ చేశారు. ఈ సమయంలో 60రోజుల్లో ఇందుకు సంబంధించి అభ్యంతరాలుంటే లిఖితపూర్వకంగా భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు భూ నిర్వాసితుల వద్దకు వెళ్లి వారి వివరాలను సేకరించే ప్రయత్నం చేశారు.

రామాలయ అభివృద్ధికి మా ఇంటి స్థలాలు ఇచ్చేందుకు మేము సిద్ధం అయితే మాకేం వస్తాయో చెప్పండి స్థలం ఎక్కడ కేటాయిస్తారో తేల్చండి మాకు ఎంత ప్యాకేజీ ఇస్తారో ప్రకటించకుండా సంతకం పెట్టమంటే ఎలా అని వారు భద్రాచలం తహసీల్దారు శ్రీనివాసరావుతోపాటు ఇతర అధికారులను ప్రశ్నించారు. ఈ క్రమంలో రెవెన్యూ అధికారులు తాము నిర్వహిస్తున్న సోషియో ఎకనిమక్ సర్వే టూరిజం అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌కు సహకరించాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో భూ సేకరణలో నష్టపోయిన వ్యక్తి పేరు, ఇంటి చిరునామా వివరాలు, మొబైల్ నెంబరుతోపాటు కుటుంబ సభ్యుల వివరాలను తెలిపిన భూ నిర్వాసితులు బ్యాంకు పేరు ఖాతా నెంబరు ఆధార్ నెంబరు రేషను కార్డు నెంబర్లు తెలిపేందుకు సుముఖత వ్యక్తం చేయకపోవడం గమనార్హం. దీంతో అధికారులు వారికి నచ్చజెప్పి సర్వేకు సహకరించాలని కోరడంతో చివరకు వారు సంతకాలు చేశారు. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు భూ సేకరణలో తమ ఇళ్ల స్థలాలను ఇవ్వని ఏడుగురు ఇంటి యజమానులతో రెవెన్యూ అధికారులు మంగళవారం భేటీ కానున్నట్టు ప్రచారం సాగుతోంది.

భద్రాద్రికి అభివృద్ధి 'బాటలు'

» జాతీయరహదారుల నిర్మాణంతో జిల్లాకు మహర్దశ
» కొత్తగూడెం-పాల్వంచ పట్టణాలకు ఔటర్‌రింగు రోడ్డు
» కొత్తగూడెం నుంచి సారపాక వరకు రైల్వేలైన్
» కొత్తగూడెం ఎయిర్‌పోర్టు కోసం ముమ్మర యత్నాలు
» పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి బాటలో ఏజెన్సీ జిల్లా

కొత్తగూడెం, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): అభివృద్ధికి అవసరమైన రోడ్డు రవాణా వ్యవస్థకు సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడు వైపులా జాతీయరహదారులు ఉన్నాయి. వీటికి తోడు తిరువూరు నుంచి జగదల్‌పూర్‌కు వయా చంద్రుగొండ, కొత్తగూడెం, భద్రాచలం వరకు హైవే నిర్మాణం పూర్తయ్యింది. హైదరాబాద్ నుంచి వయా తొర్రూరు మీదుగా మహబూబాబాద్, ఇల్లెందు నుంచి కొత్తగూడెం వరకు మరో జాతీయ రహదారి నిర్మాణం త్వరంలో ప్రారంభం కాబోతోంది. ఈ రహదారిని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుబట్టి మంజూరు చేయించారు. ఈ హైవే నిర్మాణంతో కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు ప్రాంతాల నుంచి ఇల్లెందు మీదుగా మహబూబాబాద్, తొర్రూరు మీదుగా హైదరాబాద్‌కు సులభంగా రాకపోకలు కొనసాగించే అవకాశం ఉంది. ఇదే కాకుండా జగ్గయ్యపేట నుంచి వైరా మీదుగా తల్లాడ, జూలూరుపాడు, కొత్తగూడెం వరకు మరో జాతీయరహదారికి మంత్రి తుమ్మల ప్రతిపాదనలు చేశారు. వచ్చే ఏడాది వరకు ఈ హైవేకు మంజూరు వచ్చే అవకాశం ఉంది.

జంట పట్టణాలకు రింగ్‌రోడ్డు

హైవేలతో పాటు కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు జాతీయరహదారికి అనుసంధానంగా కేంద్ర ప్రభుత్వం రూ.450కోట్లతో ఔటర్ రింగురోడ్డును మంజూరు చేసింది. త్వరలో దీనికి సర్వే నిర్వహించి టెండర్లు నిర్వహించనున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో అనిశెట్టిపల్లి, బొమ్మనపల్లి ప్రాంతాల నుంచి కారుకొండ రామవరం మీదుగా హౌసింగ్‌బోర్డుకాలనీ నుంచి రాఘవాపురం మీదుగా రామవరం ప్రాంతం నుంచి పాల్వంచ పెద్దమ్మతల్లి ఆలయం పైభాగం సమీపంలో ఈ రింగురోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ రింగ్‌రోడ్డుతో మణుగూరు, భద్రాచలం, పాల్వంచ ప్రాంతాల నుంచి వచ్చే భారీ వాహనాలు పాల్వంచ పట్టణంలోకి రాకుండా ఖమ్మం, హైదరాబాద్, విజయవాడ ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఉంది. ఈ రింగురోడ్డు కోసం మంత్రి తుమ్మలతో పాటు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు పంపి మంజూరు చేయించారు. ఇక ఇప్పటికే కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలకు రెండు బైపాస్‌రోడ్ల నిర్మాణం జరుగుతోంది. కొత్తగూడెం బైపాస్‌రోడ్డు పనులు త్వరలో పూర్తి కానున్నాయి. పాల్వంచ బైపాస్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

సారపాక వరకు రైల్వేట్రాక్

ఇదిలా ఉండగా కొత్తగూడెం రైల్వేస్టేషన్ నుంచి(భద్రాచలం రోడ్డు)సారపాక వరకు కేంద్ర ప్రభుత్వం ఒక రైల్వేలైన్‌కు శ్రీకారం చుట్టబోతోంది. ఈ రైల్వేలైన్‌కు కేంద్ర బడ్జెట్‌లో నిధులు సైతం కేటాయించారు. ఈ ట్రాక్ నిర్మాణంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు నేరుగా భద్రాచలం వరకు వెళ్లే అవకాశం ఉంటుంది.

ఎయిర్‌పోర్ట్ కోసం ముమ్మర ప్రయత్నాలు

ఇదిలా ఉండగా కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో ఉన్నారు. ఆయనతో పాటు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సైతం ఎయిర్‌పోర్టు కోసం సీఎం రేవంత్‌రెడ్డి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. మంత్రి తుమ్మల కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి రాంమ్మోహన్‌నాయుడిని కలుసుకుని కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు కోసం కోరుతూ విజ్ఞప్తి చేశారు. ఈ ఎయిర్‌పోర్టు కోసం కొత్తగూడెంలో రామవరం, గరిమెళ్లపాడు ప్రాంతంలో వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమిని సైతం గుర్తించారు. దీనికి సంబంధించిన నివేదికను కూడా కేంద్రానికి పంపారు. దాంతో కొత్తగూడెం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ఉన్న ఫీజుబులిటీని పరిశీలించేందుకు ఎయిర్‌పోర్టు అథారిటీ కమిటీ బృందాన్ని కొత్తగూడేనికి పంపిస్తామని కేంద్రమంత్రి రాంమ్మోహన్‌నాయుడు సీఎం రేవంత్‌రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణం జరిగితే ఉమ్మడి జిల్లాతో పాటు సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎంతో అనువుగా ఉంది. ఇలా భద్రాద్రి జిల్లాలో ఒక పక్క జాతీయ రహదారులు, మరో పక్క బైపాస్, రింగు రోడ్లు, రైల్వేలైన్, ఎయిర్‌పోర్టు నిర్మాణ సన్నాహాలతో అభివృద్ధికి బాటలు వేస్తున్నారు.

రేపు కార్గో పాత పార్శిల్స్ వేలం

ఖమ్మం ఖానాపురంహవేలి డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్గోలోని పాత పార్శిల్స్ వేలం డిసెంబరు 11న నిర్వహిస్తున్నట్టు ఉమ్మడి ఖమ్మం వరంగల్, కరీంనగర్ జిల్లాల లాజిస్టిక్ మేనేజర్ రామారావు తెలిపారు. ఈ వేలం నగరంలోని ఖమ్మం డిపో పరిధిలోని ఖమ్మం నూతన బస్టాండ్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నవీన్



జూలూరుపాడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాపకొల్లు గ్రామానికి చెందిన నవీన్‌రాథోడ్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దీంతో సోమవారం స్థానిక పార్టీ కార్యలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ వారు ఆగస్టులో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన ఎన్నికల్లో భద్రాద్రి జిల్లా నుంచి నవీన్‌రాథోడ్ పోటీ చేసి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు దుద్దుకూరి మధుసూదన్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్‌నాయక్, నాయకులు మోదుగురామకృష్ణ, వేల్పుల నరసింహారావు, బి.చందా, గోపు రామకృష్ణ, కె.వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిపాలన సంతృప్తికరంగా లేదు

» 18,19న సీపీఎం జిల్లా మహాసభలు
» సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వెంకట్



మాట్లాడుతున్న వెంకట్

సత్తుపల్లి, డిసెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ఏడాదిపాలన సంతృప్తికరంగా లేదని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు బి. వెంకట్ అన్నారు. సోమవారం రావి వీరవెంకయ్య భవనం (సీపీఎం కార్యాలయం)లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్రంలో అధికార పార్టీ పెత్తనంతో ప్రజాస్వామ్యాన్ని వ్యాపారమయం చేస్తుందన్నారు. మూడేళ్లకోసారి సీపీఎం శాఖ నుంచి దేశ స్థాయిలో సభలు జరుగుతుండగా తమిళనాడులోని మధురైలో ఈనెల 26న మహాసభలు నిర్వహించనున్నామన్నారు. అదేవిధంగా ఈనెల 18,19వ తేదీలలో సత్తుపల్లిలో జరుగు 22వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, భారతి, రమేష్ పాల్గొన్నారు.

చిట్టి బుర్రలు.. గట్టి ఆవిష్కరణలు

- అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్
- ఆకట్టుకున్న శాస్త్రీయ నమూనాలు
- ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి
- అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



ప్రదర్శన తిలకిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



నమూనాలు తీసుకువస్తున్న విద్యార్థులు

ఖమ్మం ఖానాపురంహవేలి డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని బల్లేపల్లి ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో సోమవారం ప్రారంభమైన జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన బాల సైంటిస్టుల ప్రతిభకు దర్పణం పట్టింది. ఆదిమానవుడు నుంచి నేటి వరకు అన్ని ఆవిష్కరణలకు సైన్స్ కారణం అని, ప్రతి విద్యార్థి ప్రశ్నించే గుణాన్ని పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. విక్రమ్ సారాభాయ్ సైన్స్ ప్రాంగణంలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్‌స్పైర్ ప్రదర్శనలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ నీరజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డీఈవో సోమశేఖర శర్మ ప్రసంగించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ప్రదర్శనలో మొత్తం 546 ఎగ్జిబిట్స్, 119 ఇన్‌స్పైర్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఇందులో ఇన్‌స్పైర్‌లో మొత్తం 119 నమూనాల్లో ప్రభుత్వ పాఠశాలలు 10, జిల్లా పరిషత్ 69, కేజీబీవీ 3, ప్రభుత్వ గురుకులాలు 9, ప్రైవేటు పాఠశాలలు 28, సైన్స్‌ఫెయిర్‌లో మొత్తం 546లో జిల్లా పరిషత్ 260, కేజీబీవీ 6, ప్రభుత్వ గురుకులాలు 30, ప్రైవేటు పాఠశాలల నుంచి 250 నమూనాలు ప్రదర్శించారు. సైన్స్ ఫెయిర్, ఇన్‌స్పైర్‌కు వచ్చిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, గైడ్ టీచర్లుకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలను జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం అందించింది. కాగా సరిపడా గదులు లేక ఖాళీ ప్రదేశంలో టెంట్ వేసి ఎగ్జిబిట్లకు కేటాయించడం పట్ల విద్యార్థులకు అసంతృప్తి వ్యక్తం చేశారు.

రూ. రెండు వేలతో పొలాల్లో రైతులకు రక్షణ

బి. శ్రీవాసంతి, 9వ తరగతి కేజీబీవీ, చింతకాని



రైతులు పొలాల్లో తిరిగేటప్పుడు విష జంతువులు, క్రిమికీటకాల నుంచి రక్షణ పొందేందుకు రైతుకు రక్షణ పరికరం పేరుతో ఓ కొత్త విష్కరణ చేశాను. రైతు పొలంలోకి వెళ్లే ముందు బూట్లు, చెప్పులు ధరిస్తాడు. వాటికి కేవలం రూ. 2 వేల ఖర్చుతో ఒక పరికరం అమర్చితే ఆ పరికరం సిగ్నళ్లను వెలువరించి క్రిమికీటకాలను పారదోలుతుంది.

రూ. 250తో మిరప రైతుకు రక్షణ

జి. కుమార్, జడ్పీహెచ్ఎస్, కొణిజర్ల



రూ. 250తో మిరప పంటను నాశనం చేసే పురుగులను చంపి పంటను రక్షించేందుకు ఈ పరికరం ఎంతో ఉపయోగపడుతుంది. ఒక స్టాండ్‌కు చిన్న సోలార్ ప్యానల్, సోలార్ లైట్ అమర్చి కింద ఒక ప్లాస్టిక్ ట్రేలో నీళ్లు పోసి ఉంచాలి. రాత్రి పూట ఆ లైట్ వెలుతురుకు దోమలు, పురుగులు నీటిలో పడి చనిపోతాయి.

ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత ముఖ్యం

రుత్విక్, 6వ తరగతి ఖమ్మం



ప్రస్తుతం ప్రతి ఒక్కరు జంక్ ఫుడ్‌కు అలవాటు పడి ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రతను మరిచిపోతున్నారు. ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగ, ధ్యానం, వ్యాయామం తప్పని సరిగా చేయాల్సిన అవసరం ఉంది. పౌష్టికాహారం కొరకు కార్బోహైడ్రేట్, విటమిన్లు, మినరల్స్ వంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి.

ఫ్యూచరిస్టిక్ ట్రాన్స్‌పోర్టేషన్

పి నిశాంక్, 9వ తరగతి, విన్‌ఫీల్డ్ పాఠశాల, ఖమ్మం



సుఖవంతమైన, క్షేమకరమైన ప్రయాణం కోసం నేను ఈ పరికరాన్ని తయారు చేశాను. ఈ పరికరం మనం ప్రయాణించే రహదారులపై ప్రయాణ వేగాన్ని మనకు ముందుగా తెలియపరుస్తుంది. ఆ రోడ్ల వెంట ఉండే ట్రాఫిక్ సమస్య సమాచారాన్ని ముందుగానే మనకు అందజేస్తుంది. దీంతో మనకు రద్దీ, ప్రయాణ సమయం తగ్గుతుంది.

క్రైం సమాచారం

వంద కిలోల నల్లబెల్లం పట్టివేత

ఇల్లెందురూరల్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): ఇల్లెందు మండలం ముకుందాపురంలో సోమవారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి ఓ ఇంట్లో దాచిన నల్ల బెల్లాన్ని పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. ముకుందాపురం గ్రామానికి చెందిన మాసబత్తిన రమణ గత కొంత కాలంగా నాటుసారాకు బెల్లం,పట్టికను అమ్ముతున్నాడని విశ్వాసనీయ సమాచారం. దీంతో సోమవారం రమణ ఇంట్లోతో పాటు చుట్టు పక్కల ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో 100 కిలోల నల్లబెల్లం, 5 కిఒల పట్టిక, 5లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రాంప్రసాద్ తెలిపారు. నాటు సారా తయారికి బెల్లం అమ్ముతున్న మాసబత్తిన రమణను అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ ఎల్ అచ్చారావు, సిబ్బంది రాంబాబు, యాకుబ్‌పాష, బాబా, మల్లికార్జున్, నరసింహచారి, తులస్య, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

బడ్డీ కొట్టులో చోరీ

మధిర రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం సిరిపురం గ్రామంలో పెట్రోల్ బంకు సమీపంలోగల ఓ బడ్డీ కొట్టులో ఆదివారం అర్ధరాత్రి తర్వాత దొంగలు చొరబడి సరుకులు ఎత్తుకెళ్లారు. గ్రామంలో సాతుపాటి లక్ష్మికి చెందిన బడ్డీ కొట్టు తాళాలను గుర్తుతెలియని దొంగలు పగులగొట్టి లోపల ఉన్న నగదు, సరుకులను అపహరించుకుపోయారు. లోపల ఉన్న కూల్‌డ్రింక్స్ సీసాలను పగులగొట్టారు. ఈ ఘటనపై బాధితురాలు మధిర రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

చెరువులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

తల్లాడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తల్లాడలోని గుంటి చెరువులో శనివారం ప్రమాదవశాత్తు నీటమునిగి ఓ వ్యక్తి గల్లంతయ్యాడు. గుంటి చెరువులో గాలించగా సోమవారం మృతదేహం లభ్యమైంది. తల్లాడకు చెందిన తడికమళ్ల వెంకటేశ్వర్లు(55)అనే వ్యక్తి ప్రమాదవశాత్తూ చెరువులో నీటమునిగి మృతిచెందాడు. వెంకటేశ్వర్లుకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ముగ్గురు కుమార్తెలకు వివాహం కాగా కుమారుడు హైదరాబాద్‌లో పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. వెంకటేశ్వర్లు భార్య ప్రమీల కలిసి ఉంటున్నారు. భార్యభర్తలు ఇరువురు కూలీపనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల ఏడోతేదీన వెంకటేశ్వర్లు పార తీసుకొని కూలీపనులకు వెళ్లాడు. అదేరోజు మధ్యాహ్నం పార ఇంట్లో పెట్టి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. రెండురోజులుగా వెంకటేశ్వర్లు ఆచూకీ కోసం గాలిస్తున్నారు. సమీపంలోని గుంటి చెరువు వద్దకు వెళ్లి చూడగా వెంకటేశ్వర్లు చెప్పులు కన్పించాయి. దీంతో చెరువులో గాలించగా వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైంది. బహిర్భూమికి వెళ్లి చెరువులో నీటమునిగి మృతిచెందినట్లు భార్య ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌హెచ్‌వో శశికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ గ్రామదీపిక మృతి



ముదిగొండ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ గ్రామదీపిక మృతిచెందిన సంఘటన ముదిగొండ మండలం రాఘవాపురం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మేడేపల్లి గ్రామానికి చెందిన మేడేపల్లి గ్రామానికి చెందిన సుధా(33)కు రాఘవాపురం గ్రామానికి చెందిన చిన్నబోయిన ఉపేంద్రతో 15ఏళ్ల క్రితం వివాహమైంది. సుధా గ్రామదీపికగా విధులు నిర్వహిస్తుంది. ఆర్థిక పరిస్థితులు, ఇబ్బందులు తాళలేక గతనెల 26వతేదీన సుధా క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి వైద్యం చేయిస్తున్నారు. అక్కడ చికిత్స పొందుతూ సుధా సోమవారం మృతిచెందింది. మృతురాలి తండ్రి పతాని నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముదిగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భారీగా చౌక బియ్యం పట్టివేత

- హనుమాన్ జంక్షన్ టూ ఛత్తీస్‌గఢ్ వయా భద్రాచలం



పట్టుబడిన బియ్యాన్ని జీసీసీ గోదాములో దింపుతున్న దృశ్యం

భద్రాచలం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజల రేషను బియ్యం ఇతర దేశాలకు అక్రమంగా తరలింపు సంచలనంగా మారగా, మరోసారి ఏపీకి చెందిన పీడీఎస్ బియ్యం తెలంగాణలోని భద్రాచలం వద్ద పట్టుబడింది. సోమవారం భద్రాచలంలోని బ్రిడ్జి పాయింట్ చెక్‌పోస్టు వద్ద ఓ లారీ(నెం.సీజీ04పీఎన్4289) ఆగకుండా వెళ్తుండటంతో పోలీసులు, సివిల్ సప్లయీస్ అధికారులు ఆ లారీని వెంబడించి కూనవరం రోడ్డులోని డిగ్రీ కళాశాల వద్ద ఆపి తనిఖీ చేశారు. అందులో 285 క్వింటాళ్ల రేషను బియ్యం ఉన్నట్లు గుర్తించి ఆ బియ్యంను జీసీసీ గోడౌన్‌లో నిల్వ చేసి లారీని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ విషయమై లారీ డ్రైవరు నదీంను పోలీసులు విచారించగా తాను కృష్ణా జిల్లాలోని హనుమాన్ జంక్షన్ నుంచి ఛత్తీస్‌గఢ్‌కు వెళ్తున్నట్లు తెలిపారు. దీంతో పౌర సరఫరాల శాఖ అధికారులు 6ఏ కింద కేసు నమోదు చేసి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు డిప్యూటీ తహసీల్దారు ఎస్ శ్రీనివాస్ తెలిపారు.

26.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం..

వైరా, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గన్నవరం గ్రామంలో ఆదివారం రాత్రి పౌరసరఫరాలశాఖ టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన 26.50క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి చందన్‌కుమార్ ఆధ్వర్యంలో గన్నవరంలోని దరిపల్లి నరేష్, కోట ప్రసాద్, ఓర్సు వెంకటకృష్ణ ఇళ్లపై దాడులు నిర్వహించి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆముగ్గురిపై 6ఏ కేసు నమోదు చేశారు.

డిగ్రీ గురుకులాన్ని సందర్శించిన న్యాక్‌బృందం



న్యాక్‌బృందంతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో రాహుల్

అశ్వాపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మిట్టగూడెం గురుకుల డిగ్రీ కళాశాలను సోమవారం యూనివర్సిటీ గ్రాంట్ కమిషనర్‌కు సంబంధించిన న్యాక్ బృందం సందర్శించింది. ఈసందర్భంగా భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ న్యాక్ బృందానికి స్వాగతం పలికి కళాశాల పురోగతిని బృందానికి క్షుణ్ణంగా వివరించారు. గురుకులంలో విద్యార్థులకు నిష్ణాతులైన ఫ్యాకల్టీతో విద్యాబోధన, చక్కటి మెనూ,లాబోరేటరీ సౌకర్యం కల్పిస్తున్నామని పీవో తెలిపారు. సమయానుకూలంగా కంప్యూటర్ శిక్షణ, ప్రత్యేక తరగతులు, విశాలమైన ఆటస్థలం, సైన్స్‌ల్యాబ్ విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతినెల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల చదువు, మేధాశక్తి పట్ల ఉన్న పరిజ్ఞానంపై వివరిస్తున్నట్లు న్యాక్ బృందానికి వెల్లడించారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా మిట్టగూడెం గురుకుల డిగ్రీకళాశాలలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన అన్నివసతులు కల్పించి విద్యాబోధన అందిస్తున్నామని, ఆటవిడుపుగా విద్యార్థులను విహార యాత్రలకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. న్యాక్ బృందంలో ఛైర్మన్ ఎల్లప్ప మునిరాజ్, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ లాల్రిన్‌తుంగ, ప్రిన్సిపాల్ దిలీప్‌సేథ్,గురుకులం ఆర్సీవో నాగార్జునరావు, కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న అకోజ్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తగూడెంలోని సింగరేణి సోలార్ పవర్ ప్లాంటు

సింగరేణికి సౌర సొబగులు

- రెండు విడతల్లో 530 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- ఇప్పటికే ప్రారంభమైన 300 మెగావాట్ల ఎనర్జీ
- త్వరలో పలు ప్రాంతాల్లో 232 మెగావాట్ల లక్ష్యం
- విద్యుత్ నిల్వకు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం రూపకల్పన
- కొత్తగూడేనికి తోడుగా సత్తుపల్లి, ఇల్లెందులోనూ ప్లాంట్లు
- సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల గుర్తింపు

రుద్రంపూర్, (సింగరేణి) డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి యాజమాన్యం సోలార్ విద్యుత్ వైపు పరుగులు పెడుతోంది. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో రెండు విడతల్లో 530 మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. దేశ విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించింది. సోలార్ విద్యుత్‌ను నిల్వ చేసేందుకు మందమర్రి ఏరియాలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టంను ప్రారంభించి విద్యుత్‌గ్రిడ్‌లకు తరలించకుండా నిల్వ చేసే విధానానికి శ్రీకారం చుడుతోంది. సింగరేణి సంస్థకు అవసరమైన విద్యుత్‌ను సోలార్ ద్వారా ఉత్పత్తి చేసే విధంగా యాజమాన్యం చర్యలు చేపట్టింది.

సింగరేణి యాజమాన్యం మొదటి విడతలో 300మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి ప్రారంభించగా రెండో విడతలో 232మెగావాట్ల ఉత్పత్తిని చేయాలనే లక్ష్యంగా నిర్ధేశించుకుంది. మొదటి విడతలో కొత్తగూడెం ఏరియాలో 69మెగావాట్ల ఉత్పత్తి చేస్తుండగా రామగుండం-3 ఏరియాలో 72 మెగావాట్లు, ఇల్లెందు ఏరియాలో 37, మణుగూరు ఏరియాలో 30, భూపాలపల్లిలో 10, శ్రీరాంపూర్‌లో 11, మందమర్రిలో 61, ఎస్‌టీపీపీ 10 మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించారు. ఉత్పత్తి చేసిన బొగ్గును పవర్ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తుండగా భవిష్యత్‌లో సింగరేణి అవసరాలకు పవర్‌గ్రిడ్‌కు పంపకుండా మందమర్రి ఏరియాలో బ్యాటరీ ఎనర్జీ స్టోరీజీ సిస్టం ద్వారా సోలార్ విద్యుత్‌ను నిల్వ చేసే విధంగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. సింగరేణి అవసరాలకు సోలార్ విద్యుత్‌ను వినియోగిస్తుండగా భవిష్యత్‌లో మరిన్ని కంపెనీలకు సోలార్ విద్యుత్‌ను తరలించేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. రెండో విడతలో 232మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు సింగరేణి యాజమాన్యం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. రామగుండం ఏరియా- 3లో 37, రామగుండం -1లో 15, ఎస్‌టీపీపీలో 37. 5, సత్తుపల్లిలో 32. 5, ఇల్లెందులో 15, భూపాలపల్లిలో 10 మెగావాట్ల విద్యుత్‌ను తయారు చేసేందుకు ప్రయత్నిస్తుండగా మందమర్రిలో 67 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించింది. థర్మల్ విద్యుత్‌కు ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై సింగరేణి యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తని పరిస్థితులు ఉన్నాయి.



అవార్డు అందుకుంటున్న డైరెక్టర్ సత్యనారాయణ

సోలార్ ప్లాంట్లకు అవార్డులు

సోలార్‌లో సింగరేణి సంస్థకు ఐదు అవార్డులు లభించినట్లు సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణరావు సోమవారం తెలిపారు. సింగరేణి సంస్థ వేగవంతమైన సోలార్‌ప్లాంట్ల నిర్మాణం చేయడంతోపాటు విద్యుత్ ఉత్పత్తి చేస్తుందన్నారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వార్షిక సౌర అవార్డులకు సంబంధించి సింగరేణికి ఐదు అవార్డులు లభించాయని, కోల్ కంపెనీ ఆఫ్ ది ఇయర్, బిజినెస్ అండ్ లీడర్‌షిప్ ఎక్సలెన్స్ అవార్డు, ప్రాజెక్టు ఇన్నోవేషన్ ఆఫ్‌ది ఇయర్, బెస్ట్ పెర్ఫార్మింగ్ ప్రాజెక్టు ఆఫ్ ది ఇయర్, భూపాలపల్లి సోలార్ ప్లాంట్లకు అవార్డులు లభించినట్లు పేర్కొన్నారు.

పవన విద్యుత్ వైపు పరుగులు..

సింగరేణి యాజమాన్యం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి చేయడంతోపాటు సోలార్ విద్యుత్‌రంగంలో ముందుకు సాగుతున్న నేపథ్యంలో పవన విద్యుత్ ఉత్పత్తి సైతం దృష్టి సారించింది. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, పరిగి ప్రాంతాల్లో పవనవిద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు చర్యలు చేపట్టింది. 500మెగావాట్ల పవన విద్యుత్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

అందుకు అనుకూలమైన ప్రాంతాలను ఎంచుకుని పనులను ప్రారంభించే దశగా పరుగులు వేస్తోంది. ఇప్పటికే ఎస్‌టీపీపీలో నీటిద్వార విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్న సింగరేణి యాజమాన్యం ప్రకృతిద్వారా లభించే అన్ని అవకాశాలను సద్వినియోగం పర్చుకుని విద్యుత్ ఉత్పత్తి చేసే దశగా ముందుకు సాగుతోంది.

పేకాట స్థావరంపై దాడి

సుజాతనగర్, డిసెంబరు(ఆంధ్రజ్యోతి) పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పలువురిని అదుపులోకి తీసుకున్న సంఘటన సోమవారం సుజాతనగర్ మండలంలో చోటు చేసుకుంది. సుజాతనగర్ ఎస్ఐ రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం.. సుజాతనగర్ మండలం, గోపతండా గ్రామ పరిధిలోని పత్తిచేనులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు వారిపై దాడి చేశారు. ఈ దాడిలో పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.6,880లు, రెండు ద్విచక్రవాహనాలు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నాలుగురిపై కేసు నమోదు చేయగా, పలువురు పరారీలో ఉన్నారని, వారి కోసం ఆరా తీస్తున్నట్లు పోలీసులు తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించినా, చట్ట వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ దాడిలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, రాఘవులు, హెచ్‌సీ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది రమేష్, నరేష్, నర్సిహారావులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో డిసెంబర్ 20, 2024న తనఖా చేయబడిన బంగారు ఆభరణములను మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌ను లాగిన్ అవ్వండి. ఒకవేళ రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదిబట్ల	
220005000434	[illegible]
220005001164	రాముకృష్ణ
220005001715	గుర్రాల రాజ్‌కుమార్
220005001913	[illegible]
220005001915	గుర్రాల రాజ్‌కుమార్
220005001938	గుర్రాల రాజ్‌కుమార్
220005001967	యమ నరేష్
శాఖ పేరు: ఆర్మూర్	
069505012441	చిలుక రమేష్
069505009782	బదావత్ రాజేందర్
069505010484	బోగ రామ్ ప్రసాద్
069505010332	గుజ్జల సతీష్
069505012318	దుర్గెన చిలుకన్న
069505010476	ఖాదీహమాల పరేందర్
069505011060	సునీల్ కుమార్ [illegible]
069505011167	కజ్జల నరేష్
069505011816	చిలుక రమేష్
069505011956	గుండాల సుమతి
069505012385	చింతం ప్రదీప్ కుమార్
శాఖ పేరు: ఆసిఫాబాద్	
230705000299	మోర్ల కృష్ణ
230705000311	దుబాసి [illegible]
శాఖ పేరు: బండ పోసానిపల్లి	
222705000188	పెద్దపరం అరవింద్ రెడ్డి
శాఖ పేరు: భైంసా	
395505002334	డి. శంకర్
395505005595	భావన రవికుమార్
395505003998	మార్గంటి కిషన్
395505004760	[illegible]
395505005589	గుర్ర యోగేష్
395505005574	షేక్ అఫ్రోజ్
395505005683	[illegible]
శాఖ పేరు: భువనగిరి	
380105004082	[illegible]
శాఖ పేరు: భూపాలపల్లి	
440005000185	చిరం షైలకుమార్
440005002712	మారం అశోక్
శాఖ పేరు: బోధన్	
376905005598	[illegible] శ్రీనివాస్
376905006649	మహ్మద్ పాషా [illegible]
శాఖ పేరు: దాగిల్	
286205002046	సత్యకుమార్
శాఖ పేరు: చంద్రంపేట	
220105000470	కోల మహేందర్
220105001357	అంకోలి శ్రావణ్
శాఖ పేరు: చేవెళ్ల	
220205000822	అరువాల రమేష్
220205000855	[illegible] లక్ష్మీ
శాఖ పేరు: చిన్న జలారం	
221705000815	బిరేష్
శాఖ పేరు: దేవరకొండ	
221805002605	[illegible]
శాఖ పేరు: గద్వాల్	
092005014230	రామేందర్ కె
092005010640	జంగంవారి గంగయ్య
092005012513	కె. రవీందర్
092005015619	ఎల్. లక్ష్మి
092005015627	కె. విజయకుమార్
శాఖ పేరు: గజ్వేల్	
774105000222	గోరటి ఆనంద్
774105001037	[illegible]
774105000648	[illegible]
774105000847	[illegible]
శాఖ పేరు: ఘట్‌కేసర్	
179305006813	[illegible]
శాఖ పేరు: గోదావరిఖని	
068205008350	[illegible] సతీష్
068205008920	[illegible]
068205009030	మెండ వెంకటరమణ
068205009026	మెండ వెంకటరమణ
068205009469	[illegible]
శాఖ పేరు: హుజురాబాద్ తెలంగాణ	
362905001436	జేత సురేందర్ ప్రసాద్
362905005848	[illegible] మల్లికార్జున్
శాఖ పేరు: హుజుర్ నగర్	
431405002673	పేరంబు సిద్దయ్య
431405002727	పేరంబు సిద్దయ్య
431405003916	[illegible]
431405004391	[illegible]
431405004424	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ అత్తాపూర్ టౌన్‌షిప్	
728605000953	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ బండ్లగూడ	
197405001149	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - బొటానికల్ గార్డెన్	
437405000606	కొండ రాహుల్ కుమార్
శాఖ పేరు: హైదరాబాద్ - సికింద్రాబాద్ గండిపేట	
438505000216	[illegible] మండల్
శాఖ పేరు: హైదరాబాద్ - చందానగర్	
393105000370	[illegible] జె.
శాఖ పేరు: హైదరాబాద్ - దాంద్రాయణ గుట్ట	
752605000866	మహ్మద్ అర్షద్
శాఖ పేరు: హైదరాబాద్ - గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్	
180405006365	పీయూష్ కుమార్ సింగ్
180405007216	మహ్మద్ సద్దాం [illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - ఐడీఏ బొల్లారం	
720405000749	కె. వరేందర్ గౌడ్
శాఖ పేరు: హైదరాబాద్ - మోతీనగర్	
236605002992	జయలక్ష్మి [illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - ప్రగతి నగర్ -2	
457205000125	జి. మురళీకృష్ణ
457205000133	జి. మురళీకృష్ణ
శాఖ పేరు: హైదరాబాద్ - ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్	
194205001344	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - సనత్‌నగర్	
236105001550	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
236205001659	నరేంద్ర పి.
శాఖ పేరు: హైదరాబాద్ అబిడ్స్	
041005006577	దినేష్ కుమార్ [illegible]
శాఖ పేరు: హైదరాబాద్ ఆల్వాల్	
111705002034	రంజిత్ మండలోత్
శాఖ పేరు: హైదరాబాద్ - అమీర్‌పేట	
111305004628	[illegible] కిషోర్
శాఖ పేరు: హైదరాబాద్ - చంపాపేట్	
058805006903	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - హయత్‌నగర్	
238405001613	కోల సురేష్
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible]	
000805024997	అశోక్ కుమార్
శాఖ పేరు: హైదరాబాద్ - కొత్తగూడెం	
176905001034	రాజశేఖర్ దూలం
శాఖ పేరు: హైదరాబాద్ - కూకట్‌పల్లి	
631205036560	అమరపల్లి ఉదయ్ కుమార్
శాఖ పేరు: హైదరాబాద్ - మాదాపూర్	
004005029089	గోపనగుంట్ల వెంకట నారాయణ
శాఖ పేరు: హైదరాబాద్ - మెహిదీపట్నం	
024505008636	సద ఫాజిల్
024505008642	సద ఫాజిల్
శాఖ పేరు: హైదరాబాద్ - నల్లకుంట	
037005007939	రాజేష్ కుమార్ అగర్వాల్
శాఖ పేరు: హైదరాబాద్ - పద్మారావునగర్	
112305001633	అభిలాష్ కుమార్ పల్ల
శాఖ పేరు: హైదరాబాద్ - పంజాగుట్ట	
020205008655	రాయుడు వీరేంద్ర
శాఖ పేరు: హైదరాబాద్ సాకేత్	
231905001022	కార్తీక్ జి.ఎన్.
శాఖ పేరు: హైదరాబాద్ - సంజీవరెడ్డినగర్	
007505018648	తిరునాళ్ల వెంకటేశ్వర రావు
శాఖ పేరు: హైదరాబాద్ - తెలంగాణ షుర్స్	
772105000123	పి. తేజ్ కుమార్
శాఖ పేరు: జగ్గయ్యపేట్ ఆంధ్రప్రదేశ్	
351405009485	పి. రాజలక్ష్మి దేవి
శాఖ పేరు: జగిత్యాల	
280805004320	వేదుమూరి శ్రీధర్
280805005708	కుంబాల పద్మ
280805009230	కుమారి లక్ష్మీ
280805009183	కమ్మరి రామ్‌కిష్టయ్య
280805009251	మామిడిపల్లి బోడ మల్లయ్య
280805007832	బోడసు గంగాధర్
280805008000	బోడసు సుమలత
280805008831	మైదాని నరహరి
280805008838	మైదాని నరహరి
280805009236	లక్కాకుల మణెమ్మ
280805009270	మైకల మహేశ్వర్
శాఖ పేరు: జమ్మికుంట	
412705004039	గుర్రపు కుమార్
శాఖ పేరు: జనగాం	
070305013366	బానోత్ ప్రదీప్ కుమార్
070305016722	వర్గా రాజు
070305017266	తెలువాల శ్రీనివాస్
070305017298	మడికంటి సిద్దిరాజు
070305017309	సొడు రామారావు
శాఖ పేరు: కామారెడ్డి	
069605019198	కందర్ల శ్రీకాంత్
069605016843	కుడిపల్లి లక్ష్మీ నరసయ్య
069605018251	లక్ష్మీ రాధ
069605018346	కమ్మరి కల్పన
069605019134	గంగాధర్ కమ్మరి
069605019136	గంగాధర్ కమ్మరి
శాఖ పేరు: కరీంనగర్	
043805006755	భీత సుధాకర్ రెడ్డి
043805005903	[illegible] శ్రీనివాస్
043805006881	మోహన్ కుమార్
శాఖ పేరు: కరీంనగర్ టవర్ సర్కిల్	
756405000732	జావీద్ ఉర్ రహమాన్ షేక్
756405000735	బండారి కార్తీక్
శాఖ పేరు: కరీంనగర్ మంకమ్మ తోట	
130705002652	ఆరె శ్రీనివాస్
శాఖ పేరు: కటికపల్లి	
220505000586	[illegible] సంతోష్
220505000722	జాగిరి లచ్చయ్య
220505001015	[illegible]
శాఖ పేరు: ఖమ్మం	
068405006793	షేక్ సఫియా బేగం
068405006420	నల్లగాని ఉమ
068405006720	నల్లగాని ఉమ
068405006723	బొగ్గారపు నాగరాజేశ్వి
శాఖ పేరు: కోదాడ, తెలంగాణ	
363305003723	నాగమణి పింగళి
363305003754	నాగమణి పింగళి
363305004703	కొమెర రవికుమార్
శాఖ పేరు: కొల్లాపూర్‌సింగ్‌పల్లి	
222205001616	గొళ్ళ రాజు
222205001641	రాజమ్మ రాజమ్మ
శాఖ పేరు: కోరుట్ల	
775505000037	[illegible]
775505000634	అర్ల రాజశేఖర్
775505000698	ఎండి ముస్తఫా
శాఖ పేరు: కొత్తగూడెం	
068505009353	సామిత్రం [illegible]
068505009322	[illegible] భరత్
శాఖ పేరు: కూకట్‌పల్లి - కెపిహెచ్‌బి 6 ఫేజ్	
249105003057	మంచుండి శివరామ వర్మ
శాఖ పేరు: కూకట్‌పల్లి - వివేకానంద	
190505003268	రవికిరణ్ ఐ
శాఖ పేరు: మాదాపూర్	
220705000467	[illegible]
శాఖ పేరు: మహబూబ్‌నగర్	
068905020646	మేడిపల్లి రవికుమార్
068905030074	కె. జయమ్మ
068905031214	లంబాడి శ్రీను నాయక్
068905031377	సబావత్ రేణుక
శాఖ పేరు: మల్కాజ్‌గిరి	
131505001961	చప్పం దేవర్ విల్సన్ రాజు
131505001797	శ్రీకాంత్ యేల్మల
శాఖ పేరు: మంథని	
771905000189	నాగుల వెంకటేశ్వర్లు
శాఖ పేరు: మెదక్	
069005024830	కె. అరుణ్ కుమార్
069005016695	[illegible]
069005024329	[illegible]
069005024492	మైదారి ఎల్లయ్య
శాఖ పేరు: మేడ్చల్	
279805001960	[illegible] అరుణ్ కుమార్
శాఖ పేరు: మిర్యాలగూడ	
280605005047	ముజ్జ రుషిక
280605008321	ముజ్జ రుషిక
280605006237	ముజ్జ రుషిక
280605008370	అమరావరపు నవిత
శాఖ పేరు: మొహమ్మదాబాద్ పేట	
220805001084	గొట్టు ప్రేమానందం
శాఖ పేరు: ముదిగొండ - ఆంధ్రప్రదేశ్	
204505001192	మహేశ్ బండారి
204505005214	[illegible]
204505004618	[illegible] లక్ష్మి
204505004767	[illegible]
204505004782	ధర్మపురి రాజ్
204505004803	రామవరపు సురేష్
204505004975	[illegible]
204505005062	[illegible] కుమార్
204505006020	[illegible]
204505006394	[illegible]
శాఖ పేరు: నాగర్ కర్నూల్	
377705003892	[illegible]
377705005500	రమావత్ శ్రీను
377705005737	[illegible] వెంకట్ రాములు
శాఖ పేరు: నారాయణపేట	
092105028634	సునీల్ దీప్ కుమార్ [illegible]
092105032794	[illegible]
092105032942	[illegible]
092105035877	[illegible]
092105036023	[illegible]
092105036465	[illegible]
092105037477	[illegible]
092105037619	[illegible]
092105037756	[illegible]
092105037819	[illegible]
శాఖ పేరు: నారాయణపేట	
753505000625	జి నరేష్ కుమార్
753505001484	[illegible] రాజు
753505001570	భవాన్ బాలు నాయక్
753505001858	[illegible]
753505001883	[illegible]
శాఖ పేరు: నిర్మల్	
153305013230	[illegible] రాజేందర్
153305014066	[illegible]
శాఖ పేరు: నిజామాబాద్- వినాయక్ నగర్	
354705001460	బందెల సురేష్
శాఖ పేరు: పెద్దపల్లి	
068305015859	ఎర్రం రమేష్
068305020036	[illegible]
068305017320	[illegible]
068305021273	[illegible] గోపి కృష్ణ
068305018059	[illegible]
068305018501	[illegible] శ్రీనివాస్
068305020234	[illegible] రాజ్ కుమార్
068305020866	[illegible] సురేందర్
068305020941	[illegible]
068305021184	[illegible]
068305021221	[illegible]
శాఖ పేరు: కుత్బుల్లాపూర్	
130405002272	[illegible]
శాఖ పేరు: సాలక్‌పూర్	
286505001000	[illegible]
286505001948	[illegible]
286505001582	[illegible]
286505001962	[illegible]
శాఖ పేరు: సంగారెడ్డి	
131205003844	మహమ్మద్ [illegible]
131205008991	[illegible] శ్రీకాంత్
131205010631	[illegible] అరుణ
శాఖ పేరు: సంజీవ్ రెడ్డి నగర్ మెయిన్	
236305001743	[illegible]
శాఖ పేరు: సికింద్రాబాద్ - సింధి కాలనీ	
333405000757	[illegible]
శాఖ పేరు: షాద్ నగర్	
379905005054	[illegible] ఎల్లయ్య
శాఖ పేరు: శంకర్‌పల్లి	
727005000523	[illegible]
శాఖ పేరు: సిద్దిపేట	
069105022037	[illegible] శివ ప్రసాద్
069105018362	[illegible] సుకుమార్ రావు
069105012640	[illegible] యోగేందర్ రెడ్డి
069105019907	[illegible] రాజిరెడ్డి
069105020506	[illegible] రాజిరెడ్డి
069105020521	[illegible] నరేష్
069105021999	[illegible] నరేష్
069105020731	[illegible]
069105021578	[illegible] వేణుగోపాల్ రెడ్డి
069105021615	[illegible]
069105021663	[illegible] లక్ష్మి
069105022591	[illegible]
069105022733	[illegible]
069105022847	[illegible] కుమార్
శాఖ పేరు: సింగాపూర్	
221105001502	[illegible]
221105001520	[illegible]
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363205006630	[illegible] శేఖర్
363205008228	[illegible]
శాఖ పేరు: సూర్యాపేట	
280705006020	[illegible]
280705008894	[illegible]
శాఖ పేరు: తాండూరు	
379805004450	[illegible]
379805006508	పి విజయలక్ష్మి
379805007666	సురేష్ కుమార్
379805008278	[illegible]
శాఖ పేరు: ఉప్పల్‌కలాన్	
132005002948	ప్రవీణ్ కుమార్ [illegible]
శాఖ పేరు: ఉత్నూరు	
222405000822	[illegible]
శాఖ పేరు: వర్ధమాను	
222505000412	[illegible]
శాఖ పేరు: వస్తుపల్లిపురం	
030405006362	[illegible] సంతోష్ కుమార్
శాఖ పేరు: వెల్దుర్తి	
221305001836	[illegible]
శాఖ పేరు: వికారాబాద్	
395805003231	[illegible]
395805003577	[illegible]
శాఖ పేరు: వనపర్తి	
131105016365	[illegible]
131105022635	ఎ. ఉదయ్ కుమార్
131105023783	[illegible] మల్లయ్య
శాఖ పేరు: వరంగల్	
020105012617	[illegible]
శాఖ పేరు: వరంగల్ - కాజీపేట క్రాస్ రోడ్	
488805000016	[illegible]
శాఖ పేరు: జహీరాబాద్	
083605015689	మహ్మద్ జహాంగీర్ [illegible]
శాఖ పేరు: కంధంపేట	
307605000518	[illegible]
శాఖ పేరు: కందుకూరు	
069705020829	[illegible] మహేష్ బాబు
శాఖ పేరు: తణుకు	
044005009140	భరత్ కుమార్ [illegible]
శాఖ పేరు: విశాఖపట్నం - కూర్మన్నపాలెం	
437905000866	[illegible] మహేందర్

తేది : 10.12.2024
ప్రదేశం: మేడ్చల్-మల్కాజ్‌గిరి, వికారాబాద్, రంగారెడ్డి, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, జయశంకర్ (భూపాలపల్లి), హన్మకొండ, జనగాం, వరంగల్, కొమురం భీమ్ (ఆసిఫాబాద్), నిర్మల్, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, హైదరాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న (సిరిసిల్ల), జగిత్యాల, మహబూబ్‌నగర్, జోగులాంబ (గద్వాల్), ఖమ్మం, నాగర్ కర్నూల్, నారాయణ పేట, వనపర్తి, కామారెడ్డి, నిజామాబాద్, భద్రాద్రి (కొత్తగూడెం)

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున



రేపు జిల్లా స్థాయి జాబ్ మేళా

చుంచుపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లా స్థాయిలో జాబ్ మేళాను బుధవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి శ్రీరామ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదారాబాద్ హెటిరో నెక్సీటీ కంపెనీలో పని చేయడానికి మూడు క్యాటగిరిలలో 150 మందిని భర్తీ చేసేందుకు నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 25 ఏళ్ల వయస్సు కలిగిన ఆసక్తిగల అభ్యర్థులు చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయం హాల్లో ఉదయం 10 గంటలకు నిర్వహించే జాబ్ మేళాకు సకాలంలో హాజరు కావాలని కోరారు. తమ వెంట ఒరిజినల్ ధృవపత్రాలు, జిరాక్స్ కాపీలు తెచ్చుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా హరికృష్ణ

దుమ్ముగూడెం డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా తెల్లం హరికృష్ణ, మోటుపల్లి నటరాజస్వామిలను నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే జనరల్ సెక్రటరిగా శీదరగడ్డ వెంకటేశ్వర్లును నియమించారు. భద్రాచలం క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాలను పొదెం వీరయ్య అందజేశారు.

టీబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్

జూలూరుపాడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం జూలూరుపాడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మండల స్థాయిలో టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ పరీక్షలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 30 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో జూలూరుపాడు ఉన్నత పాఠశాలకు చెందిన నిశాంత్ ప్రథమ, తెలుగు మీడియం విభాగంలో జూలూరుపాడు పాఠశాల విద్యార్థిని ఎం.రోహిత ప్రథమ, బహుమతులను సాధించారు. 18న జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్‌కు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ టెస్టులు

బూర్గంపాడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కిరణ్ ఫునాకోసి షోటోకాన్ కరాటే అకాడమి తెలంగాణ ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాలబాలికలకు బెల్ట్ గ్రేడింగ్ టెస్టులు సోమవారం సారపాకలో నిర్వహించారు. బూర్గంపాడు మండల పరిధిలోని పలు ప్రాంతాలకు సుమారు 40మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను అకాడమి మాస్టర్స్ చంద్రశేఖర్, సురేష్, యాకుబ్, రవి, భద్రాద్రి కొత్తగూడెం కరాటే అసోసియేషన్ బాధ్యులు కిరణ్ సమక్షంలో నిర్వహించారు. పోటీలకు ముఖ్యాతిథిగా అదనపు ఎస్ఐ నాగభిక్షం పాల్గొని విజేతలకు ప్రశంసపత్రాలను అందజేశారు.

మహిళలపై హింసను అరికట్టాలి

కొత్తగూడెం టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మహిళలపై హింస, అత్యాచారాలు గతంలో అనేక రకాలుగా పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టే విధంగా ఈ ప్రభుత్వాలు పని చేయడం లేదని ఐద్వా పట్టణ కార్యదర్శి సందకూరి లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతునన హింసను అరికట్టాలని ఐద్వా అఖిలభారత ప్రజాతంత్ర మహిళ సంఘంఐద్వా కొత్తగూడెం పట్టణకమిటీ ఆధ్వర్యంలో సోమవారం దుర్గ న్‌బస్తీలో హింసపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ఐద్వా టౌన్ అధ్యక్షురాలు అన్నవరపు ఇందిరా, ఐద్వా పట్టణకమిటీ సభ్యులు నందిపాటి రజిత, మరికంటి సువర్ణ, సభ్యులు పద్మ, లక్ష్మి, సుమతి కోర్, కొమరమ్మ, రజిత, పింకి, శశిరేఖ పాల్గొన్నారు.

ఘనంగా గొంతేలమ్మ వేడుకలు

అశ్వారావుపేట టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేట పట్టణంలోని దొంతికుంట వాసులు సోమవారం గొంతేలమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పూజలు అనంతరం యువకులు, భక్తులు అమ్మవారిని ట్రాక్టర్‌లో ఉంచి మేళతాళాలతో పట్టణంలో ఊరేగించారు.

యాకయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి: సీపీఎం

ఇల్లెందు టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సీపీఎం విస్తరణ కోసం తుదిశ్వాస వరకు పోరాడిన సీనియర్ డివిజన్ నాయకులు దేవులపల్లి యాకయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని రాష్ట్ర నాయకులు పి.సోమయ్య, సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మందా నర్సింహారావులు పిలుపునిచ్చారు. సోమవారం కార్యాలయంలో యాకయ్య రెండో వర్ధంతి సభను నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇల్లెందు నియోజకవర్గంలో పార్టీ విస్తరించడంతోపాటు నిర్మాణాన్ని పెంపొందించేందుకు సింగరేణి ఉద్యోగాన్ని వదిలి వేసి పార్టీ అవసరాల మేరకు యాకయ్య కృషి చేశారని కొనియాడారు.

'దొంతికుంట' ఆక్రమణదారుల్లో ఆందోళన

- చెరువు ఆక్రమణకు గురైందని ఆయకట్టు రైతుల ఆందోళన
- గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- ఆక్రమణలు తొలగించాలని డిమాండ్



అశ్వారావుపేటలోని దొంతికుంట చెరువు

అశ్వారావుపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేట పట్టణంలోని భద్రాచలం రోడ్డులోని దొంతికుంట చెరువు ఆదినుంచి వివాదాలకు నెలవుగ మారింది. 29 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి వున్న దొంతికుంట చెరువు లోతట్టు ఆక్రమణలతో నిండి పోయిందనే ఆరోపణలు ఆది నుంచి వస్తూనే ఉన్నాయి. ఇదే సమయంలో దొంతికుంట ఆయకట్టు దారులు చెరువు ఆక్రమణలను తక్షణమే తొలగించాలంటూ తరచూ తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులకు పిర్యాదులు చేస్తూనే వస్తున్నారు. తాజాగ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌డేలో చెరువు ఆయకట్టు రైతులు నూనె హనుమంతరావు, చెన్నూరి రామకృష్ణ, చిన్నంశెట్టి సురేష్, సీహెచ్ నరసింహ, చంద్రశేఖర్ దొంతికుంట చెరువులో ఆక్రమణలపై పిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడ చెరువు ఆక్రమణలపై సీరియస్‌గా ఉంది. అటు ప్రభుత్వం సీరియస్‌గా ఉండటంతో పాటు, స్థానికంగా ఆయకట్టు దారులు తరుచూ పిర్యాదులు చేస్తుండటంతో ఏ సమయంలో ఏ వార్త వినాలసి వస్తుందో, ప్రభుత్వం ఏ విధమైన చర్యలకు ఉపక్రమిస్తుందనే ఆందోళనలో ఆక్రమణదారులు ఉన్నారు.

దొంతికుంట చెరువు విస్తీర్ణంలో ఇరిగేషన్ అధికారులు ఓ విధంగా, రెవెన్యూ అధికారులు మరో విధంగా చెపుతూ వస్తుందని, మరో వైపు చెరువు లోతట్టులో పెద్ద పెద్ద భవంతులు నిర్మించారంటూ పిర్యాది దారులు ఫిర్యాదులో పేర్కొన్నారు. దాదాపు 20 సంవత్సరాల క్రితమే తాము డబ్బులు వెచ్చించి స్థలాలు కొనుగోలు చేసి, అనేక వ్యయ ప్రయాసలోడ్చి ఇళ్ళు నిర్మించుకున్నామని, సదరు స్థలాలు అప్పట్లో రిజిస్ట్రేషన్‌లు కూడ అవ్వడంతో భవనాలు నిర్మించుకున్నామని సంబంధిత భవన యజమానులు అంటున్నారు. 20 సంవత్సరాల తరువాత ఇపుడు ఈ స్థలాలపై పిర్యాదులు వస్తుండటంతో తమ పరిస్థితి ఏమిటనేదానిపైన ఆందోళన ప్రారంభమైంది. దాదాపు 25 నుంచి ముప్పై మంది వరకు రోడ్డు పేసింగ్‌లో దుకాణాలు నిర్మించుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు. వీరికి అన్ని రకాల అనుమతులు వచ్చాయి. అయితే ఈ భూమి మొత్తం చెరువు బఫర్‌జోన్‌లో ఉన్నాయని, నిబంధనల ప్రకారం ఇది విరుద్ధమని, తక్షణమే వీటిని తొలగించి, అనుమతులిచ్చినవారిపైన చర్యలు తీసుకోవాలని రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఈ భూములకు కనీసం ల్యాండ్ కన్వర్షన్ కూడ చేయకుండ భవనాలు నిర్మించివేసారని, దీని వలన చెరువు విస్తీర్ణం కుచించుకొని పోయి సాగుకు నీరందే పరిస్థితి లేకుండా పోయిందని పిర్యాదులో పేర్కొన్నారు. చెరువు లోతట్టు గుర్రపు డెక్కతో నిండి పోయిందని, పట్టణంలోని డ్రైన్‌ల ద్వార వచ్చే వ్యర్థాలతో చెరువు నీరు కలుషితమవుతుందని వీటిపైన చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగ చెరువులు అభివృద్ధి, సుందరీకరణలు చేయాలని నిర్ణయించారు. భవనాలచుట్టు చెరువు నీటి నిల్వలు చుట్టిముట్టి ఉండటంతో నిబంధనల ప్రకారం అవన్నీ బఫర్‌జోన్‌లో ఉన్నట్లేనంటూ పిర్యాదిదారులు అంటున్నారు. జరుగుతున్న పరిణామాలు భవన యజమానుల్లో ఆందోళన కలిగిస్తుంది. లక్షలు వెచ్చించి నిర్మించుకున్న భవనాలపై చర్యలు తీసుకుంటే తీవ్ర నష్టాన్ని చవి చూడాలసి వస్తుందని, తాము ఏమీ ఆక్రమించుకొని నిర్మాణాలు చేసింది కాదని, కొనుగోలు చేసిన స్థలాలే కదా అనే వాదనను అంటున్నారు. ఏదేమైన ఇటీవల దొంతికుంట చెరువు చుట్టు తిరుగుతున్న వివాదాలు భవన నిర్మాణదారుల్లో ఆందోళన ప్రారంభమైంది.

ప్రజావాణి దరఖాస్తును పరిశీలించాలి

కొత్తగూడెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో అన్నిశాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను పరిష్కారానికి సంబంధిత అధికారులకు సిఫార్సుచేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుచేసిన అభ్యర్థుల వివరాలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలుచేపట్టాలని శాఖలవారీగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

సింగరేణిలో వార్షిక భద్రత పక్షోత్సవాలు ప్రారంభం

ఇల్లెందు టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఇల్లెందు ఏరియాలో 55వ వార్షిక భద్రత పక్షోత్సవాలను సోమవారం ప్రారంభించారు. స్థానిక జేకే5 ఓసీలో ఏజెంట్ ఎ. కృష్ణమోహన్ జెండా ఆవిష్కరించి ఉత్సవాలను ప్రారంభించారు. అధికారులు, ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు.

గిరిజన కాంట్రాక్టర్లకు అగ్రిమెంట్ చేయాలి: బీజేపీ

పాల్వంచ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పాండ్ యాష్‌ను గిరిజన కాంట్రాక్టర్లకు తక్షణమే అగ్రిమెంట్ చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు జెన్కో అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ, కేటీపీఎస్ గిరిజన యాష్ కాంట్రాక్టర్లు సంయుక్తంగా పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత ప్రాంతాలకు చెందిన గిరిజనులు కొందరు ఎన్నో సంవత్సరాలుగా పాండ్ యాష్‌ను తరలిస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత గ్రామాలు పూర్తిగా 1/70 పరిధిలో ఉన్నందున పాండ్ యాష్ తరలింపు పనులు గిరిజన కాంట్రాక్టర్లకు కేటాయించాలని 2023లో ముగ్గురు కేసు వేయగా ప్రభావిత ప్రాంతాలకు చెందిన గిరిజనులకే కేటాయించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కోర్టు ఆర్డర్‌లో ఉన్నవారందరికీ తక్షణం అనుమతులు ఇవ్వాలని, లేని పక్షంలో గిరిజన కాంట్రాక్టర్ల తరపున బీజేపీ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మాలోతు ప్రశాంత్, యాష్ కాంట్రాక్టర్లు నరేష్, భట్టు అశోక్, శ్రీకాంత్, రాము, వీరు, కిట్టు, శ్రీనుపాల్గొన్నారు.

సమష్టి కృషితో ఉత్పత్తిని పెంచాలి: ఇన్‌చార్జ్ జీఎం

మణుగూరు టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సమష్టి కృషితో బొగ్గు నాణ్యత, ఉత్పత్తి పెంచేందుకు కార్మికులు అంతా సమష్టిగా పనిచేయాలని ఏరియా ఇన్‌చార్జ్ జీఎం లక్ష్మీపతి గౌడ్ అన్నారు. సోమవారం ఏరియాలోని జీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు ఏరియా సాధించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను వివరించారు.

మణుగూరు ఏరి యా మొత్తం బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 127.60 లక్ష్యం కాగా 73.36 టన్నులను సాధించి 90 శా తం ఉత్పత్తిని నమోదు చేసింది. ఏరియాకు నిర్దేశించిన లక్ష్య సాధనకు మిగిలిన రోజుల్లో 45 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలి. కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్, డాక్టర్ శేషగిరిరావు, తదితర ఉన్నత శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

మోడల్‌మార్కెట్ కిరాయి నిర్ణయించిన కౌన్సిల్



మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ డీవీ

ఇల్లెందు టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం చేసిన మోడల్‌మార్కెట్ గదులకు కిరాయిని నిర్ణయించినట్లు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రకటించారు. సోమవారం కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు. ఇల్లెందు పురపాలక సంఘం నిర్మించిన మోడల్‌మార్కెట్ గదులను అర్హులందరికి తక్కువ కిరాయితో కేటాయించాలని నిర్ణయించారు. కిందభాగంలో రూ.2వేలు, పై భాగంలో రూ. 1500లుగా కౌన్సిల్‌లో తీర్మానించామన్నారు. అంతేకాకుండ లలితకళామందిర్ రోడ్డులో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను టెండర్ పద్ధతి ద్వార కిరాయికి ఇవ్వాలని తీర్మానంచేసినట్లుగా చైర్మన్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ సీహెచ్. శ్రీకాంత్, మేనేజరు అంకూషావళి, డీఈ మురళీ, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: టీయూసీఐ



మాట్లాడుతున్న రామయ్య

రుద్రంపూర్, (సింగరేణి) డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ప్రధానమైనసమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని టీయూసీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కందిమళ్ల రామయ్య తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు 75జీవోను అమలు చేసి కనీస వేతన చట్టాన్ని పకడ్బందీగాఅమలుచేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న పారిశుద్య కార్మికులు, పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను సైతం పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావళి, నాయకులు మధుసూధన్‌రెడ్డి, గోపాలరావు, గోనెల రమేష్, పెద్ద బోయిన సతీష్, వెంకన్న, చంద్రశేఖర్, రాంబాబు, రమేష్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



భద్రాచలంలో కేక్ కట్‌చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య



కొత్తగూడెం డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు



అశ్వారావుపేటలో..



పాల్వంచలో రోగులకు పండ్ల పంపిణీ



జూలూరుపాడులో..

చదువుపై ఆసక్తి చూపాలి

కరకగూడెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుపై ప్రత్యేక ఆసక్తి చూపాలని అందుకు ఉపాధ్యాయులు అర్థమయ్యేల బోధించాలని ఎంఈవో మంజూల, ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజేందర్ తెలిపారు. సోమవారం మండలంలోని అశ్వపురంపాడు గ్రామంలో 'ఆధార్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రైమరీ పాఠశాలను ఎంఈవో, సీఐ, ఎస్ఐ, సంస్థ వ్యవస్థాపకుడు తోలెం రమేష్ ప్రారంభించారు. విద్యార్థులకు కాటన్ బ్యాగ్స్, పలకలు, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు బట్టా బిక్షపతి, వాలెంటిర్స్ కుంజ రాము, పోడియం, సునీత, ఈసం రాజబాబు, పోలీస్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్ల పరిశీలన

భద్రాచలం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో నిర్మించి పంపిణీ చేసేందుకు సిద్దంగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను సోమవారం సీపీఎం నాయకుల బృందం పరిశీలించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో అవినీతి రాజ్యమేలుతూ నాసిరకంగా నిర్మిస్తున్నారని, నిర్మాణాలు పూర్తి కాకుండానే హడావుడిగా అధికారులు పంపిణీ చేసేందుకు సిద్ధం కావడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. అలాగే 2017లో ఇచ్చిన 2560 ఇళ్లకు నేటికి అధికారులు లబ్దిదారుల పేరు మీద పట్టాలు ఇవ్వలేదన్నా రు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి స్వామి, గంగ, వెంకట రామారావు, పాల్గొన్నారు.

ఆ భూముల్లో సమీకృత గురుకులం నిర్మించొద్దు

ఇల్లెందురూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇల్లెందు మండలం రాజీవ్‌నగర్ గ్రామ సమీపంలో ప్రభుత్వం నూతనంగా నిర్మించబోతున్న సమీకృత గురుకుల పాఠశాలను నిర్మించవద్దని, ఆ భూముల్లో కాకుండా ఇతర ప్రాంతంలో నిర్మించాలని బీఆర్ఎస్ నాయకులు ఇల్లెందు తహసీల్దార్ రవికుమార్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. రాజీవ్ నగర్ మున్సిపల్ డంపింగ్ యార్డుకు దగ్గరగా, రాబోయే నూతన సింగరేణి ఓసికి దగ్గరగా ఉండడం మూలన విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురౌవుతారని తహసీల్దార్‌కు వివరించారు. వినతిపత్రం అందించినవారిలో బీఆర్ఎస్ నాయకులు సీలివేరు సత్యానారాయణ, ఆజ్మీర బావ్‌సింగ్, హరిప్రసాద్, గిన్నరపు రాజేష్, భుక్య సురేష్, నబీ, హరికృష్ణ, ఉస్సేన్, మంగిలాల్,రమేష్, మోతిలాల్ తదితరులు ఉన్నారు.

నవోదయ పాఠశాలను అశ్వాపురంలోనే ఏర్పాటు చేయాలి

అశ్వాపురం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బీజీ కొత్తూరు గ్రామంలో కేటాయించిన స్థలంలోనే నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ కోరారు. సోమవారం తహసీల్దార్ స్వర్ణను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అశ్వాపురం మండలంలో కేటాయించిన స్థలంలో నవోదయ స్కూల్ ఏర్పాటు చేయాలని అలా కాకుండా వేరే మండలానికి తరలిస్తే చూస్తు ఊరుకోమని అన్నారు. కార్యక్రమంలో సూదిరెడ్డి గోపాలకృష్ణరెడ్డి, మర్రి మల్లారెడ్డి, అశోక్, వీరభద్రం, వెంకట్రామయ్య, రాంబాబు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

దుమ్ముగూడెం డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లాలో ఈనెల 1న జరిగిన ఎన్‌కౌంటర్‌కు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం మావోయిస్టులు బంద్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చత్తీస్‌ఘడ్-తెలంగాణా సరిహద్దు దుమ్ముగూడెం మండలంలో సోమవారం రాత్రి పోలీసులు వా హన తనిఖీలు చేపట్టారు. ములకపాడు ప్రధాన కూడలిలో అనుమానితుల వాహనాల్ని ఆపి ప్రశ్నించారు. చత్తీస్‌ఘడ్ వారాంతపు ధర్మపేట సంతకు స్థానిక వ్యాపారులు వెళ్లలేదు. సీఐ అశోక్ కుమార్ సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీసు బలగాలతో కలిసి విస్తృత తనిఖీలు చేపట్టారు.

ఎస్సీ వసతిగృహం తనిఖీ

దుమ్ముగూడెం డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దుమ్ముగూడెం ఎస్సీ వసతిగృహాన్ని తహసీల్దార్ అశోక్‌కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మెనూ, పరిసరాల పరిశుభ్రతలను పరిశీలించారు. వసతిగృహంలో అందుతున్న సదుపాయాలను విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. రాత్రుళ్లు విద్యార్థులు వసతిగృహంలోనే ఉండాలని, పొరపాటున వారికి ఏదైనా జరిగితే వార్డెన్ బాధ్యత వహించాల్సి ఉంటుందనిహెచ్చరించారు. విద్యార్థులకు స్వెట్టర్లనందజేశారు. వార్డెన్ మల్లికార్జున్, వసతిగృహం సిబ్బంది, గ్రామస్థులు హుస్సేన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు మాస్‌లైన్ అండగా ఉంటుంది: రంగారెడ్డి

అశ్వారావుపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇళ్ల స్థలాలకోసం పోరాడుతున్న ఆదీవాసీ పేదలపట్ల అమానుషంగా వ్యవహరిస్తుందని, పేదలకు సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ అండగ ఉంటుందని ఆ పార్టీ జాతీయ నాయకుడు రంగారెడ్డి అన్నారు. సోమవారం వినాయకపురం సమీపంలోని ఎర్రగుంటపల్లిలో ఆయన మాట్లాడారు. పేదలు వేసుకున్న పాకలను ధ్వంసం చేసి పేదలపట్ల అటవీశాఖ అధికారులు అమానుషంగా ప్రవర్తిస్తుందని, ప్రభుత్వం ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రభాకర్, వాసం బుచ్చిరాజు, కుంజా అర్జున్, వెంకటేశు, గంగ, భూలక్ష్మి పాల్గొన్నారు.

ఎండోమెంట్ ఈవోకు బెస్ట్ సర్వీసు సొసైటీ నేషనల్ అవార్డు

కొత్తగూడెం సాంస్కృతికం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బెస్ట్ సర్వీసు సొసైటీ నేషనల్ అవార్డు 2024కు కొత్తగూడెం పాండురంగ భజనమందిరానికి చెందిన ఈవో సులోచన ఎంపికైనట్లు బహుజన సాహిత్య అకాడమి ప్రకటించింది. ఈ మేరకు అవార్డు ఎంపిక కమిటీ ఛైర్మన్, బీఎస్‌పి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వానపత్రికను ఆదివారం హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమి కార్యాలయంలో ఏవో సులోచనకు అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోయేందుకు ప్రతియేటా ప్రజాఉద్యమకారులకు, సంఘసేవకులు, కవులు, స్వచ్చంద సంస్థలకు ఈ అవార్డును అందచేయనున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 15న న్యూడిల్లిలో జరిగే బహుజన సాహిత్య అకాడమి 15 నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా అవార్డును సులోచనకు అందచేయనున్నట్లు తెలిపారు. పలు సాహిత్య సేవలు అందించినందుకు సులోచనను పలువురు అభినందించారు.

పంచాయతీ కార్మికుల వేతన బకాయిలు చెల్లించాలి

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన

ఇల్లెందురూరల్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి):పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని, డంపింగ్ యార్డు కార్మికులను పనిలోకి తీసుకోవాలని డి మాండ్ చేస్తు ఇఫ్టూ ఆధ్వర్యంలో కార్మికులు సో మవారం ఇల్లెందు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. మూడు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వక పోవడంతో కార్మిక కుటుంబాలు పస్తులుంటున్నారని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జటంగి వెంకన్న, ఇఫ్టూ నాయకులు తోడేటి నాగేశ్వరావు, కొక్కు సారంగాపాణి, నరాటి వెంకన్నలు ఆరోపించారు. పంచాయతీ కార్మిక సమస్యలపై ఈనెల 13న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మోహన్‌రావు, నర్సింహరావు, సమేల్, సుమలత, అరుణ, తిరుపతి, రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెండో పంటకు నీటిని విడుదల చేయండి..

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు, పాల్వంచ మండలం చింతలచెరువు ఆయకట్టు రైతులు రెండో పంట సాగుచేసుకునేందుకు నీటిని విడుదల చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నీటిపారుదలశాఖ ఈఈ అర్జున్‌ను సోమవారం ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ రెండో పంట సాగుకు నీటిని విడుదల చేయడం ద్వారా రైతులు లబ్ధి పొందుతారని, రైతులు సాగుకు సన్నద్ధం కావాలని సూచించారు. నీటి విడుదల సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు, అంతరాయం ఏర్పడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈజీఎస్ సిబ్బందికి రూ.22వేలు జరిమానా?



సామాజిక చర్చా వేదిక నిర్వహిస్తున్న అధికారులు

దమ్మపేట, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వివిద పంచాయతీలలో జరిగిన ఈజీఎస్ సిబ్బంది తప్పిదాలకు తీనిఖీలలో రూ.22వేలు జరిమానాను సామాజిక తనిఖీ నిర్వహణా అధికారులు విధించారు. దమ్మపేట ఉపాధిహామీ నిర్వహణా కార్యాలయంలో 2023-24 ఉపాధి పనుల నిర్వహణపై 15వవిడత సామాజిక తనిఖీ బహిరంగ చర్చావేదిక మండల ప్రత్యేక అధికారి రవికుమార్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈచర్చా వేదికలో 31 పంచాయతీలలో వేతనాలకు రూ.4,43,80373 లు, సామగ్రి ఖర్చురూ. 32,32,330 ఖర్చు చేయగా వీటిపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో రైతులు నాటిన కొబ్బరి మొక్కలు చనిపోవటం, తెగిన కాలువలు పూడ్చవంటి పనులలో తప్పిదాలు జరిగినట్లు గుర్తించారు. 31 పంచాయతీలలో రిజష్టర్ల నిర్వహణ, కొలతలలో తప్పిదాలు గుర్తించిన తనిఖీ అధికారులు ఆయా పంచాయతీల కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందికి పెనాల్టీలు విధించారు. మండలంలో ఆర్లపెంట, కొమ్మగూడెం, పెద్దగొల్లగూడెం, ముష్టిబండ, గండుగులపల్లి పంచాయతీలలో తప్పిదాలను గుర్తించిన అధికారు లు రూ.22506లు పెనాల్టీగా విధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రారెడ్డి, ఈజీఎస్ ఏపీవో వేముల సుధాకర్, ఎంపీవో రామారావు, విజిలెన్సు అధికారి రమణారావు, అంబుబడ్స్‌మెన్ నాగప్రసాదు, ఎస్ఆర్‌పి చెన్న కేశవులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, రైతులు, కూలీలు పాల్గొన్నారు.